నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 20, నవంబర్ 2024 | 16 పేజీలు

## సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తప్పవు



16లో.. జిల్లా కలెక్టర్ హనుమంతరావు

# కొత్త పనులు చేపట్టేందుకు కార్యాచరణ



ఉపాధి పనుల గుర్తింపు

కొనసాగుతున్న గ్రామసభలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9,16,557 జాబ్ కార్డులు, 18,36,974 మంది కూలీలు ఉన్నారు

2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్త పనులు చేపట్టేందుకుపనుల గుర్తింపు ప్రారంభమైంది. ఈసారి కొత్త పనులతో పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. పనులను గుర్తిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 3,48,572 జాబ్ కార్డు లు ఉన్నాయి.6, 14,999 మంది కూలీలు ఉన్నారు. నల్గొండ జిల్లాలో 4,26,634 జాబ్ కార్డులు ఉన్నాయి.8, 78,810 మంది కూలీలు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,41,351 జాబ్ కార్డులు ఉన్నాయి.3,43,165 మంది కూలీలు ఉన్నారు. వీరందరికీ పనులు కల్పించేందుకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో పక్కా ప్రణాళికతో ఇప్పటి నుంచే అధికారులు ముందుకు సాగుతున్నారు.

## సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను సరఫరా చేయాలి



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి 8లో...

## శంకుస్థాపనలకే పరిమితమైన అభివృద్ధి పనులు

### గుడ్లప్పగించి చూస్తున్న అధికార గణం



2 లో..

గుండాల, ప్రభాత వార్త: దశాబ్దాలు గడిచిపోతున్నా.. నేతలు మారుతున్నా కోట్లాది రుపాయలతో మంజూరైన పలు అభివృద్ధి పనుల కల్పన నిమిత్తం ఏర్పాటు చేసిన శిలాఫలకాల తలరాతలు మాత్రం మారడంలేదు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమాభివృద్ధి పనులు ఏళ్ల తరబడి అధికారుల అలసత్వంతో శిలాఫలకాలకే పరిమితమవుతున్నాయి. నిలువ నీడలేని నిరుపేదలకు గూడు నిర్మించాలనే బృహత్కర లక్ష్యంతో కోట్లాది రుపాయలతో 25 జూన్ 2018న డబల్ బెడ్‌రూంల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఆరేళ్ళు గడిచి పోతు న్నరూ.201.60లక్షల వ్యయంతో చేపట్టిన రెండు పడక గదుల గృహనిర్మాణాల సముదాయలు గుండాల మండల కేంద్రంలో శిలాఫలకాలకే పరిమితం కావడంతో అధికారుల పనితీరుపై స్థానికులు తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## రైతులకు నాణ్యమైన మొక్కలు అందించాలి కలెక్టర్

మునగాల, ప్రభాతవార్త : జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళ వారం మునగాల మండల పరిధిలోని మండల పరిధిలోని మాధవరం గ్రామం పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ వారు పెంచుతున్న నర్సేరి..



జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ 8లో...

# కొత్త పనులు చేపట్టేందుకు కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి

ఈ పథకాన్ని మరింత పక్కాగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఇంతకుముందు గతంలో చేసిన పనులనే తిరిగి గుర్తించి బిల్లులు చెల్లిస్తున్నారు. ఈసారి అలా జరగకుండా ముందుగానే పనులను గ్రామసభల్లో గుర్తించి కొత్త పనులకు అవకాశం కల్పించి పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చేపట్టిన పనులను అదే ఏడాది పూర్తి చేయాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎంత మేరకు పనులు చేపట్టాలో లక్ష్యాలను నిర్ణయించారు. ఈసారి రైతులకు ఉపయోగపడే పశువుల పాకల నిర్మాణము గడ్డి పెంపకం వర్మి నాడెపు కంపోస్టు యూనిట్లు పెంట కుప్పల తవ్వకం ఎస్సీ ఎస్టీ పోడు భూములను అభివృద్ధి చేయడం తదితర పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్లు నిర్మించుకోవడం వన మహోత్సవంలో భాగంగా నర్సరీలు తాటి ఈత చెట్లు పండ్ల తోటల పెంపకం తో పాటు బిందు సేద్యము చేస్తారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణము రైతుల బోరుబావులను రీఛార్జ్ చేయడము కొత్తబావుల నిర్మాణము చేపట్టనున్నారు. అంతేకాకుండా వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం గ్రామీణ మౌలిక వసతులు తదితర పనులను ఉపాధి హామీ కూలీల ద్వారా చేపట్టనున్నారు. గ్రామ సభల్లో పనులను గుర్తించి అనుమతి నిమిత్తం ప్రతిపాదనలు ప్రభుత్వానికి ఈ నెలాఖరులోపు పంపనున్నారు. డిసెంబర్లో ప్రభుత్వపరంగా అనుమతి పొంది వెంటనే పనులను ప్రారంభించి మార్చి నెల కర్జాటక పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ క్రమంలో పనులు గుర్తింపు కొనసాగుతుంది. చేసిన పనులే తిరిగి చేపట్టి బిల్లులు తీసుకుంటూ ఉండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సోషల్ ఆడిట్లో కూడా అనేక అవకతవకలు బయటపడుతున్నాయి. ఈ క్రమంలో కొత్త పనులను గుర్తించి అనుమతులు తీసుకొని పనులను పకడ్బందీగా చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వేసవిలో ఉపాధి కల్పించేందుకు గాను కూలీలకు ఉపాధి పథకము ఎంతగానో తోడ్పడుతుంది.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

త్రిపురారం. ప్రభాతవార్త: విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన గాదె నరసయ్య కు చెందిన పాడి గేదె మంగళవారం మేత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ గేదే కాలికి తగలడంతో మృత్యువాత పడినట్లు బాధితుడు తెలిపారు. ప్రమాదంలో రూ.లక్ష విలువగల పాడి గేదె మృతి చెందినందున బాధి త కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



కొండమల్లేపల్లి, నవంబరు 19 ప్రభాతవార్త: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాసేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిఖార్సైన నేతల్లో అగ్రగణ్యులని ఇందిరాగాంధీ అని వారు కొనియాడారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఇందిరాగాంధీ చేసిన సేవలకు ప్రభుత్వం ఆమె పేరుతో ఇందిరమ్మ గృహ పథకంతో వేళ ఇల్లు పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సలహాదారులు పసునూరి యుగంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అందుగుల ముత్యాలు, కుంభం శ్రీనివాస్‌గౌడ్, నీలం శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, రమావత్ రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఏకుల సురేష్ మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, మాద్గుల యాదగిరి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మూడావత్ మంగ్యానాయక్, వరికుప్పల శ్రీనివాస్, బొడిగె శంకర్‌గౌడ్, వస్కుల బక్కలయ్య, కొట్ల జగదీష్, రమావత్ కృష్ణ నాయక్, తోటపల్లి వెంకటయ్య, బూడిద మల్లేష్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్, కూర సాలయ్య, శ్రీనివాస్, హరి నాయక్, గోపి, శివ తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనల కే పరిమితమైన అభివృద్ధి పనులు

మొదటి పేజీ తరువాయి





ఇదిలా ఉంటే మండల కేంద్రంలో ఎస్.సి.డి.ఒ గ్రాంట్ కింద మంజూరైన రూ.25లక్షలతో చేపట్టనున్న షెడ్యూల్ కులాల సామూహిక భవన నిర్మాణానికి జూన్ 29, 2019 నశంకుస్థాపన చేసిన 4 ఏళ్లు గడిచిపోతున్న శిలాఫలకాలకే పరిమితమైయినాయి. ఈ పనులను సైతం ఏకంగా అప్పటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదిగా శంకుస్థాపన చేశారు. అయినా ఏండ్లు గడిచిపోతున్న సదరు పనులను శిలాఫలకలే పరిమితం అయిన అటు వైపు అధికారులు దృష్టిసారించడంలేదన్న విమర్శలు లేకపోలేదు. దీనికితోడు మండల కేంద్రంలోకళ్యాణ మండపం నిర్మాణానికి సెప్టెంబర్ 6, 2007న స్వర్గీయ ఉప్పునూత లపురుషోత్తమరెడ్డి చేతుల మీదిగా శంకుస్థాపన చేసి17 ఏళ్లు గడిచిపోతున్న శిఫలకాలకే కళ్యాణమండపం పరిమితమైంది . ఫలితంగా అప్పు సబ్బు చేసి నిలువ నీడలేని నిరుపేదలు పిల్లలు చేసుకోవాలంటే ప్రైవేటు ఫంక్షన్ హాల్లో శుభకార్యాలు చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిన శిలా వలకలే పరిమితమైన పనులను ప్రారంభించడానికి ఆసక్తి చూపక పోతున్న తీరుపాట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు .కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు మంజూరి అవుతున్న అధికారు లనిర్లక్ష్యమా.. నిధులలేమినా అర్థకాని పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో సరియైన కళ్యాణ మండపం లేకపోవడంతో పెళ్లిళ్ల చేయడానికి నిరుపేద కుటుంబాలు అప్పుడప్పు చేసి పంక్షనల్స్ లో పెండ్లిళ్ల చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. స్వర్గీయ ఉప్పునూత లపురుషోత్తమరెడ్డి చేతుల మీదిగా శంకుస్థాపన చేసిన చోట కళ్యాణ మండపం నిర్మిస్తే మండల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగనుంది. అలాగే గూడు లేని నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.201.60లక్షల వ్యయంతో చేపట్టిన రెండు పడక గదుల గృహనిర్మాణాల సముదాయలను తక్షణమే ప్రారంభిస్తే అనేక మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలగనుంది. మండ లకేంద్రంలో సాక్షాత్తు అప్పటి మంత్రి చేతుల మీదిగా శంకుస్థాపన చేసి నషెడ్యూల్ కులాల సాముహిక భవన నిర్మాణం పనులు సైతం ఏళ్లు గడిచిపోతున్న ముందుకు సాగకపోతుండడంపట్ల పలువురు విస్మయంవ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అధికారులు మాత్రం సదరు పనులు ప్రారంభించడానికి చొరవ తీసుకోకపోతుండడంతో అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు శిలాఫలకలకే పరిమితమయ్యాయి .ఉపాది హామీ పథకం కింద మంజూరైన సిసి రోడ్డు, గ్రామపంచాయతీ భవనాలు సైతం శంకుస్థాపనలకే పరిమితమై ఉత్సవ విగ్రహాలుగా గ్రామాల్లో వెక్కిరిస్తున్న వాటిని ప్రారంభించడానికి సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సాధించడం లేదన్న ఆరోపణ సైతం లేకపోలేదు .ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పదించి శంకస్థాపనలు చేసి నఅభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి మండల అభివృద్ధికి ఏ మేరకు చేయూత ను అందిస్తారో వేచి చూడాల్సిందే.

# పర్వేదుల గ్రామంలో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం



పెద్దవూర, నవంబర్ 19 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పర్వేదుల గ్రామంలో లైన్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను, పర్వేదుల క్లస్టర్ గ్రామస్తులను సమన్వయం చేసుకుని గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేకాధికారి, సూపర్‌వైజర్ ఆఫీసర్ రాజ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దీక్షిత్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, పర్వేదుల విలేజ్ ఇంచార్జి ధర్తీ అబా ప్రోగ్రాం కొల్లు బాలకృష్ణ, స్పెషల్ హాస్టల్ వార్డెన్ సుధాకర్, పులిచర్ల వార్డెన్ శ్రీను, పంచాయతీ కార్యదర్శులు ఆర్ సతీష్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొని గ్రామసభ ద్వారా విన్నవించిన ప్రతిపాదనలను అంగన్‌వాడీ స్కూలుకు సంబంధించిన, రోడ్లు అండ్ డ్రైనేజీ, విద్యుత్ టూరిజం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు, మెడికల్, జల్జీవన్ తదితర అంశాల గురించి చర్చించారు.

# ఆయిల్ పామ్ సాగు చేసి అధిక ఆదాయం పొందాలి ...

## రైతులు నిపుణుల సూచనలు పాటించాలి ...

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ .

సూర్యాపేట నవంబర్19 ప్రభాతవార్త: ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు నిపుణులు అందించే సూచనలు సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం చివ్వేంల మండలం దూరాజ్ పల్లి శివారులో ని బ్రాహ్మణ సదన్ లో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ, ఉద్యాన శాఖ వారు ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నిర్వహించిన అవగాహనా సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ పామ్ కు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని, ఈ ప్రాంత రైతులు నీటి వసతి ఉంటే వరికి ప్రత్యామ్నాయం గా ఆయిల్ పామ్ తోటలు సాగుచేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీ లను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగు చేసినట్టు అయితే మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం ఆయిల్ పామ్ గెలల ధర బాగా పెరిగాయని ఇప్పుడు ఈ పంట సాగుచేసే విదంగా రైతులను చైతన్య వంతులను చేయవలసిన బాధ్యత వ్యవసాయ అనుబంధం శాఖ లపైన ఉందన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య,




ఆగ్రోనామిస్ట్ సుబ్బారావు ,పతంజలి డి జి ఎం బి యాదగిరి, ఉద్యాన అధికారులు మహేష్, కట్ట స్వాతి, ప్రమిత, ప్రదీప్తి, పతంజలి మేనేజర్ జె హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫిల్డ్ ఆఫీసర్లు వెంకట్, సాయి, అశోక్, రవి కుమార్, సిబ్బంది రంగు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, భద్రాచలం, లక్ష్మినారాయణ, పలువురు రైతులు,తదితరులు పాల్గొన్నారు.సదస్సు వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కలెక్టర్ గారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అంతరాష్ట్ర పిడిఎస్ బియ్యం రవాణా ముఠా అరెస్ట్

## –వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త** అంతరాష్ట్ర సరిహద్దుగా అడ్డుగా చేసుకొని ఏళ్ల తరబడి అక్రమ పిడిఎస్ బియ్యం దందాను కొనసాగించిన అంధ్ర అక్రమ బియ్యం దందాలో కీలకముఠా సభ్యులను ఎట్టకేలకు మిర్యాలగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో మంగళవారంసాయంత్రం డిఎస్‌సి కే,రాజశేఖర్‌రాజు వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 24న దామరచర్ల మండల కేంద్రం శివారులో పిడిఎస్ బియ్యంతరలించకపోతున్న వాహనం బోల్తాపడడంతో కూలీలలో షేక్ నాగుల్ అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు కూలీలు తీవ్ర గాయాలపాలయ్యారు.ఎస్కార్ట్‌గా వచ్చిన బియ్యం దందా ముఠా సభ్యులు హుటాహుటిన వారిని అక్కడి నుండి అంధ్రాకు తరలించకపోయారు. ఈ ఘటనపై విచారణప్రారంభించన వాడపల్లి పోలీసులు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అదేశాలతో అంధ్ర ప్రాంతానికి వెళ్లి మృతదేహాన్ని, వాహన డ్రైవర్‌దొవరకొండ అమ్మోరయ్యలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి లోతుగా విచారణ ప్రారంభించారు. దామరచర్ల మండలంలోని బండావత్‌తండాకుచెందిన సర్ధార్‌నాయక్ అనే బియ్యం దళారీ వద్ద నుండి అంధ్ర ప్రాంతానికి దాచేపల్లికి చెందిన మందపాటి నర్సింహ్మారావు, కల్లూరి లింగయ్య అనేఅక్రమ దందా వ్యాపారుల అదేశాలతో ముఠా మేస్త్రీ సైదారావుతో కలిసి అమాయక కూలీలు బియ్యం ఎగుమతి కోసం వచ్చి మృత్యువాతపడినట్లు గుర్తించారు.వీరిద్దరిపై వాడపల్లి స్టేషన్లో అరు కేసులో నమోదయ్యాయని, గత కొద్ది కాలంగా



పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నారని తెలిపారు.వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేయగా మంగళవారం సదరు నేరస్తులు వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలిపారు. మరో కేసులో అడవిదేవులపల్లి మండలం బాలెంపల్లిలో అక్రమ పిడిఎస్ బియ్యం తరలిస్తూ పట్టుబడిన కేసులో కీలక నిందితుడిగా పరారీలో ఉన్న అంధ్రప్రదేశ్‌రాష్టం పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన తిప్పబత్తుల వెంకటనారాయణ అలియాస్ నారాయణ అనే నిందితుడినిఅదుపులోకి తీసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, అడవిదేవులపల్లి ఎస్‌ఐ శేఖర్,ాడపల్లి ఎస్‌ఐ హరికృష్ణ, సిబ్బందిని ప్రత్యేకంగాఅభినందించారు.

## దాతల సాయం అభినందనీయం ఫౌండేషన్ చైర్మన్ పి బాలకృష్ణ



**నిడమనూరు నవంబర్18 ప్రభాత వార్త** నిరుపేదలకు నిమిత్తం దాతలు సహాయం చేయడం అభినందనీయమని అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ అన్నారు.సోమవారం నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో 67 మంది దాతల నుంచి దాతల నుంచి సేకరించిన 62026/ రూపాయలను కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బూడిద శ్రీను కు మరియు కుటుంబ సభ్యులకుఅందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో గ్రామాల్లో అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా అందరిని చైతన్య పరుస్తూ పేదవారికి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయ పడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ఉచిత ట్యూషన్ ఫీజు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు బండారు రామయ్య రాయపాటి శ్రీను, సైదయ్య మధు కుమార్ బొంగురాల శ్రీను చిన్న సత్యనారాయణ, బుర్రయ్య, వెంకన్న బండి శ్రీనుకృష్ణ,వెంకటేశ్వర్లు గోపాలరావు, రాజు, బూడిద రవి తదితరులు ఉన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బ్రెడ్ల పంపిణీ

**హాలియా ప్రభాతవార్త నవంబర్ 19:** భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పలు ఆసుపత్రిలలో బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌని రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయ చతురత,వాక్చాతి,దృఢ సంకల్పం తో ప్రధానిగా ఎన్నికై ఆటంకాలు ఎదురైనా ఉక్కు సంకల్పంతో దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. వారి సేవలు మరవలేనివి అన్నారు. ఇందిరా గాంధీ గారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. ఈ కార్య క్రమములో సర్ధార్ నాయక్, కరెడ్ల నర్సింహా, సురభి హరిబాబు, తోడిందల రాజశేఖర్, యలంల నాగరాజు, పెంచల్,శ్రీకాంత్, దుగ్గే మహేష్, కోట్ల శివ, లింగాల మహేష్,విశ్వనాథ్ తదితరులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వ్యక్తి మృతి

*నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*



నార్కటపల్లి బస్టాండ్ ఆవరణలో సుమారు 45 సంవత్సరాల వయస్సు గల చూడటానికి భిక్షగాడిలా ఉన్న గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండటం గమనించిన చుట్టుప్రక్కల వారు సోమవారం 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మంగళవారం ఉదయం తుదిశ్వా విడిచినట్లు నార్కట్‌పల్లి పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీలో ఉంచినట్లు, ఆచూకీ తెలిసిన వారు చరవాణి 8712670186 కు సమాచారం అందించాలని స్థానిక ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో గాయపడిన గోగులముడి తంబి(40) అనే వ్యక్తి చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడు.మిర్యాలగూడ గ్రామీణ ఎస్‌ఐ పిల్లి లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం యాదాద్రిథర్మల్ విద్యుత్ కేంద్రంలో వెల్డింగ్ పనిచేస్తే తంబి ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడకు వస్తూ గూడూరు గ్రామ శివారులో నార్కట్‌పల్లి–అద్దంకి రహదారిపై మినీ ట్రాలీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన తంబిని విజయవాడ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తెలున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**చిలుకూరు, నవంబర్ 19 ప్రభాతవార్త :** మండలంలోని బెతవోలు గ్రామంతో పాటు వివిద గ్రామాలలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత దేశ భక్తుంఅని పేద బడుగు వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహనీయురాలని ఇందిరా గాంధీ అని కొనియాడారు.

## నేరాలు-దారుణాలు

## తామ్రపత్ర పురస్కార గ్రహీత మృతి

*కోదాడ నవంబర్ 19 ప్రభాతవార్త :*



పట్టణానికి చెందిన విశ్రాంత వీఆర్వో, స్వాతంత్ర సమరయోధుడు, తామర పత్ర పురస్కార గ్రహీత తమ్మర ఆంజ నేయులు.( 71 ) మంగళవారం ఉదయం 3 గంటలకు కార్డియాక్ అరెస్టు తో మృతి చెందారు మృతునికి ఇద్దరు కుమారులు. భార్య ఉన్నారు.ఆంజనేయులు భౌతిక దేహానికి శ్రీరామ కవచం వేంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ భరత రావు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ఏటుకూరి రామారావు.పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్. వంగవీటి రామారావు, కోదాడ మాజీ సర్పంచులు..పైడిమర్రి సత్యబాబు,యెర్నేని వెంకటరత్నం, పార సీతయ్య లు సందర్శించి నివాళులు అర్పించారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ పడి వ్యక్తి మృతి

*రామన్నపేట, నవంబరు19 ప్రభాతవార్త*



మండలం లోని ఇంద్రపాల నగరంలోమంగళవారం గ్రామానికి చెందిన పెద్దగోని నరసింహ(54) అదే గ్రామంలోని కాటేపల్లి మహేష్ వారి పొలం దున్నడానికి వెళ్ళగా పొలం దున్నుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు తను నడుపుతున్న ట్రాక్టర్ పల్టి కొట్టడంతో నరసింహ అందులో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లయ్య తెలిపారు.

## 46 క్వింటాళ్లు రేషన్ బియ్యం పట్టివేత

*చిలుకూరు, నవంబర్ 19 ప్రభాతవార్త :*



రేషన్ షాప్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంపై మరియు ఇద్దరు రేషన్ డీలర్లపై కేసు నమోదు చేసిన సంఘటన చిలుకూరు మండలంలోని బెతవోలు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లగా,బెతవోలుగ్రామానికి చెందిన రేషన్ డీలర్లు ఒరుగంటి లక్ష్మీ నరింహరావు,గజ్జి సువర్ణలు రేషన్ షాప్‌కు వచ్చే లబ్దిదారుల వద్ద నుండి అక్రమంగారేషన్ బియ్యంను కొనుగోలు చేసి ఒక రేషన్ షాప్ ఇంట్లో వేరే గదిలో నిల్వ ఉంచారు. విస్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీ నిర్వహించి రేషన్ బియ్యంను పట్లుకొని సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వగా కోదాడ సివిల్‌సప్లై ఆర్‌ఐ కృష్ణారెడ్డి పంచనా చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 46 క్వింటాళ్ల రేషన్ బియ్యం దోరికినట్లు తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన ఇద్దరు డీలర్లపైసివిల్ సప్లై అదికారుల పిర్యాదు మేరు 6(ఏ) కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## పిలాయిపల్లిలో మోటార్లు చోరీ

**భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు రాత్రివేళలో కరెంట్ మోటార్లు, వైర్లను ఎత్తుకెళ్లారు. కాగా మంగళవారం దున్నకాలను చేపట్టేందుకు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చూడగా పెద్దగూడెంకు చెందిన కన్నెమోని దానయ్యకు చెందిన 2 మోటార్లు, పిలాయిపల్లి గ్రామానికి చెందిన గ్యార నర్సింహ, గ్యార బాలయ్య, మాడ్గుల గోవర్ధన్‌రెడ్డి, పాండాల రాములుకు చెందిన మొత్తం 6 కరెంట్ మోటార్లతో పాటు 50 మోటార్లకు సంబంధించిన కరెంట్ వైర్ ను ఎత్తుకెళ్లారు. కాగా చోరీకి గురైన మోటార్లు, కరెంట్ వైర్ల విలువ సుమారు రూ.2.80 లక్షల వరకు ఉంటుందని బాధిత రైతులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం గ్రామంలోని సీసీ కెమెరాలోని సీసీ పుటేజీలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ధాన్యాన్ని కేంద్రాలకు తరలించాలి

*నడిగూడెం, నవంబర్ 19, ప్రభాతవార్త.*

నడిగూడెం మండలంలోని నారాయణపురం గ్రామంలో మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ డి ఎల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న వరికుప్పలను పరిశీలించి తేమశాతాన్ని ఎలా కొలవాలో వివరించారు. అదేవిధంగా క్రింది సూచనలు చేశారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే రైతులందరూ ముందుగానే వారి వారి కల్లాలలో ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 శాతం తేమ ఉండేటట్లుగా చూసుకొని కేంద్రాన్ని తీసుకురావాలని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర 2320 రూపాయలతో పాటు బోనస్ 500 రూపాయలను కూడా తీసుకోవాలని సూచించారు. అందరూ తమ ధాన్యాన్ని ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే అధిక ఆదాయం వస్తుందని దాదాపుగా ఒక ఎకరాకు 10 నుంచి 15 వేల రూపాయల బోనస్ దొరుకుతుందని చెప్పారు. రైతులు తమ పొలాల్లో రైతు కొయ్యలను కాలుస్తున్నారని అలా కాలవడం వల్ల వాతావరణ కాలుష్యం ఎక్కువవుతుందని అన్నారు ఒక ఎకరాలో వరి కోయిలను కాలిస్తే దాదాపు 1450 కేజీల కార్బన్ డయాక్సైడ్ 1000 కేజీల కార్బన్ మోనాక్సైడ్ ఇంకా ఇతర గ్రీన్ హౌస్ వాయువులు అనగా మీథేన్ సల్ఫర్ వంటి వాయువులు వెలువడి వాతావరణ కాలుష్యం పెరుగుతుందని తెలియజేశారు. అలా



కాకుండా వరి కొయ్యలను అదే తేమ మీద పొలంలో దున్నుకొని ఒక ఎకరాకు 15 కేజీల సూపర్ వేసుకుని దున్నిన్నట్లయితే రెండు టన్నుల పశువుల ఎరువు వేసిన దానితో సమానమని తెలియజేశారు. మండలంలోని రైతులందరూ ఈ సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరుకొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆర్ దేవ ప్రసాద్, ఏఈఓ రేణుక, ఉప్పయ్య మరియు వరి కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ శ్రీమతి మంజుల పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ ఆశయాలను సాధించాలి



*కోదాడ, నవంబర్ 19 ప్రభాతవార్త:*

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయురాలని దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. దేశంలో బ్యాంకులను జాతీయకరణ పేదవారికి బ్యాంకింగ్ సేవలను అందించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు పథకాల ప్రవేశం అమలు లో క్రమశిక్షణ కలిగిన నాయకురాలిగా ముద్రపడిన ఇందిరాగాంధీ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని బాబు,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాల్ రెడ్డి,కౌన్సిలర్లు గంధం యాదగిరి,షాబుద్దీన్, కోటిరెడ్డి,గుండెల సూర్య నారాయణ, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండెం వెంకటేశ్వర్లు, , మదార్, డేగ శ్రీధర్, పాలూరి సత్యనారాయణ, సుందరి వెంకటేశ్వర్లు, కృష్ణారావు, బుడిగం నాని,బాగ్దాద్, బాజాన్, శ్రీనివాసరావు,దావల్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

*నడిగూడెం, నవంబర్ 19, ప్రభాతవార్త.*



ఈనెల 29 30 డిసెంబర్ 1 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మండల ప్రజలకు పిలుపునిచ్చారు . మంగళవారం మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఎర్రజెండా నాయకత్వాన రైతాంగ పోరాటాలు, కూలి పోరాటాలు, కార్మిక పోరాటాలు అనేకం జరిగాయని ప్రజల పక్షాన నిలబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి హక్కుల సాధించుకుందామని అన్నారు. ఈనెల 29న సూర్యాపేటలో భారీ బహిరంగ సభ జరగనుందని ఇట్టి బహిరంగ సభకు కేంద్ర నాయకత్వం,రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నందున ఈ ప్రాంత రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు,ఉద్యోగులు, మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు హాజరై భారీ బహిరంగం సభను విజయవంతం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సంపత్ పిచ్చయ్య, సంపత్ గోపాల్, రాములు,ధమల వెంకటమ్మ, బుచ్చమ్మ, కొల్లపురి వెంకటమ్మ, అచ్చమ్మ, ఉప్పలమ్మ, వెంకటమ్మ,సంపత్ వెంకటమ్మ, రాములమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఓటు విలువను తెలుసుకోవాలి

*కోదాడ నవంబర్ 19 ప్రభాతవార్త:*




ప్రజా స్వామ్యం లో ఓటు వజ్రాయుధం అని విద్యార్థులు ఓటు విలువలను తెలుసుకోవాలని కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్య నారాయణ అన్నారు. మంగళవారం స్థానిక కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల లో నిర్వహించిన ఓటర్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండి ఓటు నమోదు చేసుకోని యువతి, యువకులు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో ఓటు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి2025 నాటికి 18 సంవత్సరాల నిండిన వారందరూ ఓటుకు అర్హులేనన్నారు. సంబంధిత అధికారులు ఓటు నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ఇతర సవరణలకు కూడా అవకాశం ఉందన్నారు. ఓటుకు అర్హత ఉన్నవారు సంబంధిత బి ఎల్ ఓ లకు సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చందా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్ అలీ ఎలక్షన్ డిటీ అనిల్ కుమార్, రాజ నీతి శాస్త్ర అధ్యాపకులు సైదమ్మ, జిఎల్ ఎన్ రెడ్డి,రఫీ, సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## విజయోత్సవ సభకు తరలిన జనం

*నడిగూడెం, నవంబర్ 19, ప్రభాతవార్త*



వరంగల్లో మంగళవారం జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతుండడంతో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బస్సుల్లో, వాహనాల్లో తరలి వెళ్లారు. గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం వరంగల్ వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు సాధించిన విజయాలను ఈ విజయోత్సవ సభలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ చిల్లంచర్ల హరికిషన్ జ్ఞాపకార్థం అన్నదానం

*కోదాడ , నవంబర్ 19 ప్రభాతవార్త*



మునగాల మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చిల్లంచర్ల హరి కిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన జ్ఞాపకార్థం చిల్లంచర్ల మిత్రమండలి ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయం లో మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మిత్రులు నాగు బండి రమేష్ గుడు గుంట్ల శంకర్ వంగవీటి శ్రీనివాసరావు వంగవీటి పుల్లయ్య యాదా లక్ష్మీనారాయణ గుడుగుంట్ల హరిబాబు ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలి

**కోదాడ నవంబర్ 19 ప్రభాతవార్త:** రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వలన పంట పొలాలకు నష్టం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ సూచించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల పొలాలను ఆమె పరిశీలించారు అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ వరికొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పని సరిగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరి కొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. ఎరువుగా మారటంతో దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులు గడ్డిని పొలంలో కలియదున్ని భూసారం పెంచుకోవాలని ఆమె తెలిపారు.



# టిఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*చింతపల్లి,19నవంబర్,ప్రభాతవార్త:*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపల్లిలో టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా మహాసభల వాల్ పోస్టర్‌ను టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24న ఆదివారం రోజు నార్కట్‌పల్లి మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగే 6వ జిల్లా మహాసభలకు మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు సకాలంలో మొదటి తారీఖున చెల్లించాలని, కస్తూర్బా ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేల్ వర్తింపజేయాలని, డిఎస్సీ నూతన ఉపాధ్యాయులకు జాయినింగ్ తేదీపై క్లారిఫికేషన్ ఇచ్చి వారికి ప్రారంభ వేతనాలు త్వరగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ,ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్‌బాబు, జిల్లా ప్రతినిధి డి.సుందరయ్య, ఎస్కె సులేమాన్, బి.కృష్ణయ్య, కిషన్‌లాల్, మల్లేశం, ఏడుకొండలు, ఉషారాణి, సంధ్యారాణి, భాగ్యమ్మ, ఎన్.వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, అభిలాష్, పుష్పలత, అనురాధ, నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జానారెడ్డిని కలిసిన దండ అశోక్ రెడ్డి

*శాలిగౌరారం ప్రభాతవార్త నవంబర్ 19*



హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఈ రోజు భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాజీ మంత్రి జానారెడ్డి ని కలిసిన దండ అశోక్ రెడ్డి నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ తో కలిసి మాజీ మంత్రివర్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన దండ అశోక్ రెడ్డి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

# మండల కార్యదర్శిగా చింతపల్లి బయ్యన్న

*నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*



నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతున్న సీనియర్ సిపిఎం నాయకులు జిల్లా సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్న చింతపల్లి బయ్యన్నను నార్కట్‌పల్లి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆ పార్టీ 8వ మహాసభలో 15 మందితో కూడిన నూతన కమిటిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చింతపల్లి బయ్యన్న మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకునిగా 15 సంవత్సరాల పోరాట అనుభవంతో పాటు నిత్యం కార్మికులతో కలిసి వారికి రావాల్సిన హక్కులకు చేస్తున్న పోరాటాలతో పాటు తనను నమ్మి అప్పగించిన బాధ్యతను నిర్వర్తించడానికి శాశక్తులా కృషి చేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులకు తోటి మండల కమిటి సభ్యులకు కార్యకర్తలకు అందరికీ విప్లవ అభినందనలు తెలిపారు.నూతన కమిటికి ఎన్నికైన వారికి చెరుకు పెద్దులు, కల్లూరి యాదగిరి, జాల యాదమ్మ, కొప్పు శ్రవణ్, కుమ్మరి శంకర్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, కట్ట రామచంద్రం, కల్లూరి కంఠం, సోమనబోయిన సైదులు, భగవంతు రెడ్డి, బొల్లెద్దు సైదులు, రెడ్డిపల్లి రఘు, ముప్పిడి సత్యం నాయకులు తదితరులు శుభాకాంక్షతు తెలిపారు.

# కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడ్డ నేత హరికిషన్

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం

ఎమ్మెల్యే సాంబశివరావు

**మునగాల నవంబర్ 19 ప్రభాతవార్త** కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని బలంగా నమ్మి ఆచరించేటటువంటి వ్యక్తులకు ఎన్నటికీ మరణం ఉండదని వారు భౌతికంగా మన మధ్య మరణించిన ప్రజా ఉద్యమాలలో వారు సజీవంగా ఎప్పుడు జీవించే ఉంటారని వారి నమ్మిన సిద్ధాంతాన్ని ఆశయాలను కొన సాగించడమే మనం వారికిచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జోలకంటి రంగారెడ్డి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల నాయకుడు సీనియర్ జర్నలిస్టు చిల్లంచర్ల హరికిషన్ సంతాప సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీల నాయకులతో కలిసి మొదటగా హరికిషన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, మునగాల పరగాన ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం కుటుంబానికి ప్రజల్లో ఆదరణ అభిమానం ఉన్నదని పరగానాలో అనేక ప్రజా ఉద్యమాలకు ఎర్రజెండా పోరాటాలకు రఘునాథం కుటుంబం నాయకత్వం వహించిందని, ఈ ప్రాంతంలో ప్రజలు ఎర్ర జెండాని ఆదరించడానికి రఘు నాథం గారి ఉద్యమ పోరాట స్ఫూర్తి ఆదర్శ నీయమని అని వారన్నారు, అలాంటి రఘునాథం గారి ఆశయాలను కొనసాగిస్తూ వారి కుమారుడిగా చిల్లంచర్ల హరికిషన్ పుట్టుక నుండి మరణం వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ పార్టీకి విధేయుడుగా సానుభూతి పరుడుగా ప్రతి సందర్భంలో పార్టీ కార్య క్రమాలను విజయవంతం చేసేందుకు ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అని, జర్నలిస్టుగా 20 సంవత్సరాలుగా పనిచేస్తూ తన పత్రిక ద్వారా ప్రజా సమస్యలను ఎన్నిటినో ఎత్తిచూపి వాటికి పరిష్కార మార్గాలను సైతం అన్వేషించి అనేక సమస్యను పరిష్కరించడంలో ప్రధాన భూమిక పోషించారని, అలాంటి వ్యక్తి చిన్న వయసులోనే అనారోగ్యానికి గురై మరణించడం అత్యంత బాధాకరమని వారి కుటుంబంతో పాటు ప్రజా ఉద్యమానికి పాత్రికేయ రంగానికి కూడా వారి మరణం తీరని లోటని వారన్నారు, ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్, మాజీ కలెక్టర్ ముస్కుల వెంకటరెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు వంగవీటి రామారావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పశ్యా పద్మ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళ సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన,సాగర్ ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సుంకర అజయ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల కార్యకర్తలు సంతాప సభలో పాల్గొని హరికిషన్ చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# కొండమల్లేపల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

*కొండమల్లేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త :*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘణంగా మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిఖర్సైన నేతల్లో అగ్ర గణ్యులని ఇందిరా గాంధీ అని వారు కొనియాడారు. ఇందిర గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి,కేక్ కటింగ్ చేసి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఇందిరా గాంధీ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ వ్యాప్తంగా ఇందిరమ్మ అని అమ్మగా ప్రజలు పిలుస్తారని అన్నారు ఇందిరాగాంధీ మహిళా లోకానికే ఆదర్శం అని అన్నారు.ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశ అభివృద్ధికి భవిష్యత్ తరాల మునుగడకు ఎన్నో సంస్కరణలు తెచ్చారని ఆమెను ఉక్కు మహిళా పిలుస్తారని అన్నారు ఇందిరా గాంధీ చెసిన సేవలకు ప్రభుత్వం ఆమె పేరుతో ఇందిరమ్మ గృహ పథకంతో వేళ ఇల్లు పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,పిఎసిఎస్ డైరెక్టర్ నాయిని



ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి,మాజి సర్పంచ్లు అందుగుల ముత్యాలు,కుంభం శ్రీనివాస్ గౌడ్,నీలం శ్రీనివాస్, మాచర్ల అంజయ్య,రామవత్ రవి నాయక్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,యేకుల సురేష్,మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు,మాడ్గుల యాదగిరి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూఢవత్ మంగ్యా నాయక్,వరికుప్పల శ్రీనివాస్,బొడిగె శంకర్ గౌడ్,వస్కుల బక్కలయ్య,కోట్ల జగదీశ్, రామావత్ కృష్ణ నాయక్,తోటపల్లి వెంకటయ్య,బూడిద మల్లేష్, విప్పలపల్లి జితేందర్ యాదవ్,బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్, కూర సాలయ్య శ్రీనివాస్,హరి నాయక్, గోపి, శివ పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**మర్రిగూడ,19నవంబర్,ప్రభాతవార్త:** టిఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల శాఖ ఆధ్వర్యంలో టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా 6వ మహాసభల వాల్ పోస్టర్‌ను మర్రిగూడ మంల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ ,జెడ్పీహెచ్ఎస్ మర్రిగూడ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కళా శ్రీనివాస్ చేతులమీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మర్రి గూడ మండలశాఖ అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు మాట్లా డుతూ నవంబర్ 24 ఆదివారం రోజు నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో జరిగే జిల్లా మహాసభలకు మండలంనుండి ఉపాద్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య,ఉపాధ్యక్షులు సభావత్ వెంకట్ కుమార్, జెడ్పీహెచ్ఎస్ మర్రిగూడ ఉపాద్యాయులు వి.సుధారాణి, నాగేంద్రమ్మ, ఎన్.శోభ, రమాదేవి, నాగేశ్వర్‌రావు,శ్రీ రమణ, కృష్ణారెడ్డి,సిరాజుల్ హుస్సేన్,పాల్గొన్నారు.

# జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

*మునగాల నవంబర్ 19 ప్రభాతవార్త*

మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.విద్యార్థుల తెలుగు, ఇంగ్లీషు గణిత, సామర్థ్యాలను విధానం ఏ విధంగా ఉందని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం, మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు టిఎల్ఎం మెటీరియల్ ని ఉపయోగించి బోధన గావించడం విద్యార్థుల అభ్యసన అభివృద్ధికి దోహ దపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వక్కంతుల భరత్ బాబు ఉపాధ్యాయురాలు ఎం .లక్ష్మీ పాల్గొన్నారు.



# మిగులు కుల గణనను తక్షణం పూర్తి చేయాలి

... చండూరు ఆర్డీవో శ్రీదేవి ఆదేశాలు

**మర్రిగూడ,19నవంబర్,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశానుసారం మిగులు కుల గణనను తక్షణం పూర్తి చేయాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి మర్రిగూడ మండల సర్వే సిబ్బంది,అధికారులు, సూపర్వైజర్లను ఆదేశించారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మికంగా సర్వే అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరులల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు మండలం 11,097 ఇండ్లకు గాను 9,947 ఇండ్లకు సర్వేను పూర్తి చేసినట్లు వెల్లడించారు.అయితే ఈ అధికారుల సమావేశం ముఖ్య ఉద్దేశం మిగులు సర్వేని తక్షణం పూర్తి చేయాలని హెచ్చరించినట్లు ఆమె తెలిపారు.మర్రిగూడ మండలంలో ఇప్పటివరకు 64 శాతం పూర్తయినట్లు అధికారుల నివేదికలో వెల్లడించినట్లు ఆమె తెలిపారు.అయితే ప్రజా పాలన ధరఖాస్తులు కాకుండా ఈ ధరఖాస్తులలో లబ్ధిదారులనుండి ఎలాంటి అవకతవకలు జరుగకుండా ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు. గత 5 సంవత్సరాలలో ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలను పొందినప్పటికీ సర్వే పత్రాలలో కుటుంబ పూర్తి వివరాలను సేకరించేందుకు జాగ్రత్తలు వహించాలని ఆమె ఆదేశించారు.ముఖ్యంగా కులగణన సర్వేలో భాగంగా హిందూ ముస్లిం మతాలు కాకుండా క్రిస్టియన్ మాతాలలో కుల ప్రాతిపదికపై తగు జాగ్రత్తవహించి చర్య తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రభుత్వ హయాంలో ప్రజా పాలన ధరఖాస్తులలో 6 గ్యారెంటీల పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేవా అనే విషయాలపై కూడా పూర్తిగా



అవగాహన కల్పించేందుకు సంబంధిత ఎన్యుమరేటర్లు జాగ్రత్తవహించాలని కోరారు. అయితే గ్రామాలలో ముఖ్యంగా దండోరా వేయించి పట్టణాలలో ,పల్లెల్లో ఈ సర్వేలో వెనుకబడిన లబ్ధిదారులను తక్షణం నమోదు చేసు కోవడానా ఇక తగు ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత సర్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గత 5 సంవత్సరాల కాల వ్యవధిలో ప్రభుత్వం నుండి పొందుతున్న పథకాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఎన్యుమరేటర్లకు శిక్షణలో భాగంగా తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులు, ఎంపిడివో జిని మున్నయ్య, ఎంపీవో రవికుమార్, ఆర్డబ్ల్యూ సిఐ వెంకటేశ్వర్లు ,ఎంఈవో శ్రీనివాసులు, ఏపిఎం ప్రభాకర్తో సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఏం ఎలిగబెట్టారని విజయోత్సవ సభ...?

..బిజెవైఎం

***చండూరు,19నవంబర్,ప్రభాతవార్త:***



రాష్ట్రంలో ఏడాదిపాలనలో ఎం ఉద్ధరించారని సంబురాలు జరుపుకుంటున్నారని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జరపాల్సింది సంబురాల సభ కాదని,విధ్వంస సభలని ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభ సందర్భంగా కాళోజి మందిరాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కాళోజి సత్యవాది అయితే రేవంత్రెడ్డి అసత్యవాది అని ,అలాంటి మందిరాన్ని రేవంత్రెడ్డి ప్రారంభిస్తే కాళోజి ఆత్మ ఘోషిస్తుందన్నారు. గతంలో వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ చేస్తామని హామీ ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా నేడు వరంగల్ సభ పెట్టే హక్కు ఎక్కడిదని అన్నారు. తెలంగాణ లో చేసిన మోసాలు మహారాష్ట్రలో కూడా చేయాలని ప్రజలు కాంగ్రెస్కు ఓట్లు వేయాలా అని ప్రశ్నించారు.సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల చుట్టుపక్కన తండాల్లో ఈ నెల 11న అర్ధరాత్రి కరెంటు తీసివేసి పోలీసులు , ఇతర ప్రైవేట్ వ్యక్తులు చేసిన అరాచకాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఫార్మా కంపెనీ తమ ప్రాంతాలలో నెలకొల్పవద్దని 9 నెలల నుండి ఉద్యమాలు చేస్తుంటే తమ భూములు కాపాడుకోవడంకోసం ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లినా కలిసే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. పోలీసులు మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తూ ధారుణాలకు ఎందుకు ఒడిగట్టారో చెప్పాలన్నారు. లగచర్లలో రైతుల కుటుంబాలను పరామర్శించేందుకు వెళుతున్న పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్,మంత్రి డికె అరుణ, శాసన సభ పక్ష నాయకులు మహేశ్వర్రెడ్డిలకు రక్షణ ఇవ్వాల్సిన పోలీసులు బాస్ల ఆదేశాలతో అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏడాది కాలం పూర్తయినా 6గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయడంలేదని మండిపడ్డారు.

# భారత్ పెట్రోలియం కంపెనీ నుండి ప్రాణహాని ఉంది...రక్షించండి....

..పోలీస్ ప్రొటెక్షన్ కోరుతూ తహసీల్దార్కు ఫిర్యాదు

**మునుగోడు,19నవంబర్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన పట్టాదారు బోయ లింగస్వామి తమ పట్టా భూమినుండి భారత్ పెట్రోలియం కంపెనీవారు భయభ్రాంతులకు గురిచేస్తూ జెసిబిల సహాయంతో పైపులైన్ మరమ్మత్తులు చేయనున్నట్లుగా ,భారత్ పెట్రోలియం కంపెనీవారినుండి ప్రాణహాని ఉందని మంగళవారం మండల తహసీల్దార్ ఎం.నరేందర్ను పోలీస్ ప్రొటెక్షన్ ఇప్పించాలంటూ ఫిర్యాదు చేశారు.1962 భూ అక్విజేషన్ చట్టం ప్రకారం పట్టాదారు అనుమతి లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టరాదు.గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 292లో తన తల్లిగారైన బోయ లక్ష్మమ్మ పేరున పట్టా కలిగి ఉన్నామని,భారత్ పెట్రోలియం కంపెనీవారు తమ పట్టా భూమినుండి పైప్లైన్ తీసుకెళుతున్నారని, అందుకు 10 ఫీట్ల భూమిని ఎలాంటి నష్ట పరిహారం చెల్లించకుండా ఫ్రీగా ఇస్తానని తెలిపినప్పటికీ కూడా భారత్ పెట్రోలియం కంపెనీ పైప్లైన్ కాంట్రాక్టర్ తమపై ఒత్తిడి పెంచుతూ




పైప్లైన్నుండి ఎటు 30ఫీట్ల భూమితో 60 ఫీట్ల భూ వెడల్పుతో పట్టాదారు భూమిని భారత్ పెట్రోలియం కంపెనీవారు తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టాదారు కుమారుడైన బోయ లింగస్వామి మాట్లాడుతూ యుపిఏ ప్రభుత్వం 2013లో 1962 అక్వేషన్ చట్టాన్ని సవరిస్తూ పట్టాదారుకు లబ్ధి చేకూరేవిదంగా 100శాతం లబ్ధి చేరేలా చట్టాన్ని సవరించారని కానీ ఈ చట్టాన్ని పరిగణలోకి తీసుకోకుండా భారత్ పెట్రోలియం కంపెనీవారు అధికారులను పక్కదోవపట్టిస్తూ నష్టపరిహారం విషయంలో పట్టాదారులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా తమకు పోలీస్ ప్రొటెక్షన్ కల్పించి భారత్ పెట్రోలియం కంపెనీవారినుండి సరైన నష్ట పరిహారాన్ని అందించి న్యాయం చేయాలని కోరారు.


# ముదిరాజ్‌లను బిసి.డి నుంచి బిసి.ఏ.కు మార్చాలి

**చండూరు రూరల్,19నవంబర్,ప్రభాతవార్త:** ముదిరాజ్లను బిసి.డి నుంచి బిసి.ఏ.లోకి మార్చాలని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కావలి ఆంజనేయులు ముదిరాజ్ ముదిరాజ్ బిసి కమీషన్ చైర్మన్ నిరంజన్కు వినతి



పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 15 అమలు చేయాలని అన్నారు.,తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వేకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు.ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తప్పిదం వల్ల 60 సంవత్సరాలనుండి ముదిరాజ్లను విద్య ,ఉపాధి ఆర్థిక ,రాజకీయ, సామాజిక రంగాలలో వెనుకకు నెట్టివేయడంవల్ల దీంతో పేద అతి పేదలు జీవనపోరాటం చేస్తున్నారని అన్నారు. ఆయన వెంట కస్తాల మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన సైదులు,తదితరులు ఉన్నారు.

## మునుగోడు



వార్త

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

...సింగిల్విండో చైర్మన్ నర్సి రెడ్డి



**నాంపల్లి,19నవంబర్,ప్రభాతవార్త:** రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని,ప్రభుత్వం ఇచ్చే బోనస్ పొందాలని సింగిల్విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నాంపల్లి సబ్ మార్కెట్యార్డులో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రంలో ఎలాంటి కటింగ్ లేకుండా సుమారు 30మంది రైతులకు 25 లక్షల రూపాయలనువారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని, రైతులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు.రైతులు తమ పొలాల వద్ద వరి ధాన్యం తేమశాతం తక్కువగా ఉండేలా తాలు లేకుండా చూసుకుని మార్కెట్యార్డుకు తీసుకురావాలని ప్రభుత్వ మద్దతు ధరతోపాటు బోనస్ పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులకు కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఈవో నితీష్ చంద్రశేఖర్రెడ్డి,యాదమ్మ,వెంకటేష్, హరి, చంద్రకళ,రైతులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**మర్రిగూడ,19నవంబర్,ప్రభాతవార్త:** భారతమాత సమైక్యత కోసం రక్త తర్పణం చేసిన ధీరవనిత ,మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని మర్రిగూడ గ్రామంలో మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమా చంద్రశేఖర్,మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పానుగుటి శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, యాసిన్అలీ, మల్లేష్,ఈద రాములు, ఎండి ఎస్ పక్,శ్రీనునాయక్, రమావత్ సోనీ, వద్దెర యాదమ్మ, గ్యార యాదయ్య, పగడాల యాదయ్య, పగడాల చిన్న అంజయ్య, పగడాల పెద్ద అంజయ్య, ఎండి బాబా, వెంకటంపేట చంద్రయ్య, సిల్వర్ చంద్రయ్య,ఒంపు యాదయ్య, గ్యార రాములు, ఈద జంగయ్య, గ్యార వెంకటయ్య,ఎండి సరిఫద్దీన్, ఎండి షాప్,పగడాల శ్రీరాములు,బండ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ

**నార్కట్పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త** డిసెంబర్ 2న సిపిఎం పార్టీ మిర్యాలగూడలో జరుగనున్న మహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కమిటి సభ్యులు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు మరియు పార్టీ నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మండల కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్, జాల యాదమ్మ, అర్ధం శ్రీనివాస్, బొల్లెద్దు సైదులు, ఏళ్ళ అశోక్, మంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ వీధి వీధి తిరుగుతూ సమస్యలను పరిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 19*

నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన 12వ వార్డు నందు కౌన్సిలర్ బానావత్ వెంకన్న తో కలిసి మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది సలీమ్, వీధి వీధి తిరుగుతూ సమస్యలు పరిశీలించడం జరిగింది. ఈ వార్డులో ఎర్రకుంట నుండి సెంటర్కి వచ్చే దారి పక్కన ఉన్న సందులో కరెంట్ స్తంభాలకు కరెంట్ తీగలు క్రిందకు వేలాడుతూ ప్రమాదకరం గా ఉన్నాయి ఇదే సందులో మరొక స్తంభం మురికి కాలువ మధ్యలో ఉంది సరిగ్గా పాతలేదు నీళ్ళు అన్నీ స్తంభం కిందకు వెళుతున్నాయి స్తంభం కదులుతూ ఉన్నది కావున విద్యుత్ శాఖ ఏఈ గారికి తెలియజేసి సారి చేయగలరని తెలపడం జరిగింది ఆ తర్వాత మరొక స్తంభం సీసీ రోడ్డు మధ్యలో ఉంది అస్తవ్యస్తంగా ఉండి రోడ్డు మీద వాహనదారులకు ఇబ్బంది కరంగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయి తగిన చర్యలు తీసు కోవాలని సిబ్బందికి సూచించారు. కొన్ని పాత స్తంభాలు శిథిలమై ఉన్నాయి మరియు



కొత్త స్తంభాలకి కరెంట్ లేనివి కూడా ఉన్నాయి పాతవి తొలగించి కొత్త వాటికి కరెంట్ లైన్ వేయాలని సిబ్బందికి తెలపడం జరిగింది ఎర్రకుంట దగ్గరలో బాబురావు ఇంటి నుండి పోతుల మల్లయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు మరియు మురికి కాలువ ఏర్పాటు చేయాలని అన్నారు




## ఇందిరాగాంధీ జయంతి

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 19*



భారతమాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మరియు బచ్చుపల్లి గంగాధర్ రావు. స్థానిక నకిరేకల్ మెయిన్ సెంటర్ ర్ లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలవేసి అనంతరం ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు, పేదవారికి ఇండ్లు కట్టించి,భూములుపంచి,దేశాభివృద్ధికి తనుచేసిన మరెన్నో సేవలను యాదిచేసిన ఎమ్మెల్యే . ఈకార్యక్రమంలో శ్రీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య,శితిదీశ్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజితశ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం,మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న ,గాదగోని కొండయ్య మరియు మహిళాకాంగ్రెస్ సభ్యులు,స్థానిక కౌన్సిలర్ లు,మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళులు

*చిట్యాల, నవంబర్ 19, ప్రభాతవార్త*



భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పక్కన నిర్మించి, భూమిలేని నిరుపేదలకు భూములను పంపిణీ చేసి గరీబీ హటావో అనే నినాదంతో పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రేముడాల లింగస్వామి, పాటి మాధవరెడ్డి, రెముడాల మధు, ఇబ్రహీం, మేడిశెట్టి ఉమాశంకర్, జిట్టా చంద్రకాంత్, ఏర్పుల పరమేష్, పాల శివ, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గంగాపురం గణేష్, గజ్జల భాస్కర్, గంట శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ జిల్లా ప్రధానకార్యదర్శిగా చేకూరి మల్లేష్

*చిట్యాల రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త :*



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ప్రధానకార్యదర్శిగా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేకూరి మల్లేష్ ను నల్లగొండలో జరిగిన ఆ అసోసియేషన్ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొలుగు రవి, రాష్ట్ర నాయకుడు నల్ల అంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన అసోసియేషన్ నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శిగా మల్లేష్ ఎన్నిక కావడంపట్ల చిట్యాల మండల ఫీల్డ్ అసిస్టెంట్లు వి. రాధ, జె. లింగస్వామి, మర్రి రమేష్, స్వప్న, ఉషారాణి, ఎన్. శివ, పి. రమేష్, ఎండీ పాషా, జి. అనిత హర్షం వ్యక్తం చేశారు. మల్లేష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరం

*చిట్యాల రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త :*




చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పేరేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో దివీస్ లేబరోటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్యుడు జయంత్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు దివీస్ యాజమాన్యం చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రతిఒక్క విద్యార్థి తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.సాబియా, గరిషె అంజయ్య, జి. సులోచన, దివీస్ ప్రతినిధులు ఎస్. సాయి కృష్ణ, వి. వంశీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

*నార్కట్పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*



సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకుని ఇతరులకు సహాయపడుతూ జీవించాలని సత్యసాయి చేసిన బోధలను ఆచరించాలని మాజీ ఎంపిటిసిల ఫోరం జిలాల అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో శ్రీ సత్యసాయి బాబా సేవా సంస్థ సహకారంతో ఆయన ఆధ్వర్యంలో పేదవారికి దుప్పట్లు మరియు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గౌడ్, జిల్లా నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, మంద శ్రవణ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుని కృపతో అందరూ ఆనందంగా ఉండాలి

**నార్కట్పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న జిల్లాకే తలమానికమైన శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కృపతో జిల్లా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వీలైనప్పుడు చెర్వుగట్టును సందర్శించాలని చెన్నూరు శాసన సభ్యులు వి6 టివి అధినేత వివేక్ వెంకటస్వామిని చెర్వుగట్టు మాజీ సర్పంచ్ నియోజకవర్గ నాయకులు నేతకాని కృష్ణయ్య కోరారు.మంగళవారం సోమాజి గూడలోని ఆయన నివాసంలో వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలుసుకుని చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, మాల మహానాడు నకిరేకల్ నియోజకవర్గం కన్వీనర్ భిక్షపతి, కలకోట్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.



## దోలారోహణ వేడుల్లో పాల్గొన్న బచ్చుపల్లి గంగాధర్ రావు

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 19*



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామం తమ ఆత్మీయులు అంతటి శరత్ మమత గౌడ్ ల కూమారుడు శ్రేయాన్ దోలారోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన తీబిలి. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గాధగోని కొండయ్య ,అంతటి భీక్షం గౌడ్ ,నర్సింగ్ సుధాకర్ గౌడ్ ,అంతటి రామచంద్రు గౌడ్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన గాజుల సుకన్య రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ

*నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 19*



ఈరోజు నకిరేకల్ పట్టణం లక్ష్మీనారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఇప్పలగూడెం గ్రామానికి చెందిన మట్టిపల్లి సతీష్ యాదవ్ శిరీష కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 19** ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్, ఎల్పిజి, రైతు రుణమాఫీ, గృహ జ్యోతి, యువతకు ఉద్యోగాలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, డ్వాక్రా తదితర ముఖ్యమైన పథకాలపై ప్రచారానికి ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రజా పాలన కళా యాత్ర ప్రచార రథాన్ని మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుండి, డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రెండు మేజర్ గ్రామపంచాయతీలతో పాటు, సంబంధిత మండల కేంద్రంలో ప్రదర్శనలు ఇస్తారని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రం కవరయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23న నల్గొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ అలేఖ్య పుంజాల బృందం ఆధ్వర్యంలో "జయ జయహే ప్రజా పాలన" ప్రజా పాలన పేరున అతిపెద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా డిసెంబర్ 4న జిల్లా కేంద్రంలో అంత దూపుల నాగరాజు ఆధ్వర్యంలో "ప్రజా ప్రభుత్వం పిలిచింది" పేరున జానపద డాన్స్, డ్రామా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులందరూ పెద్ద ఎత్తున హాజరవుతారని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రామాలలో చేపట్టిన కళాజాత కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ , డిపిఆర్ ఓ యు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను సరఫరా చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** నవంబర్ 19 మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశంలో శాలిగౌరారం మండలం, వంగమర్తి ఇసుక రీచ్ నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇసుకను ఇచ్చేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదం తెలిపింది. అంతేకాక దేవరకొండ మండలం ముదిగొండ ఇసుక రీచ్ నుండి డిండి, కిష్ట్రాంపల్లి ఎత్తిపోతల పథకాలకు లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక ను గుర్తించి సరఫరా చేసేందుకు ఆమోదం తెలియజేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇరిగేషన్ ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, అందువల్ల అధికారులు ఈ విషయమే దృష్టి కేంద్రీకరించి ఇసుక సరఫరాలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా మైన్స్ శాఖ ఏడి జాకబ్, జిల్లా పంచాయతీ



అధికారి మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, యాదవ్, ఎలమంద, డి ఐ ఓ వెంకటేశ్వర్లు, టి జి ఎం డి సి పి ఓ రంగారెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# రైతులకు నాణ్యమైన మొక్కలు అందించాలి కలెక్టర్



*మునగాల నవంబర్ 19 ప్రభాతవార్త*

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళ వారం మునగాల మండల పరిధిలోని మండల పరిధిలోని మాధవరం గ్రామం పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ వారు పెంచుతున్న నర్సరి ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ రైతులతో ఆయిల్ పామ్ నర్సరికీ ఇతర దేశాల నుండి వచ్చే మొలకలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం లో తీసుకుంటున్న జాగ్రత్త కు, మెలుకువలు తదితర అంశాల పైన క్షుణం గా పరశీలించారు. నాణ్యత లేని మొక్కలను గుర్తించి నర్సరీ లోనే కాల్చి వేయాలని చెప్పారు. రైతులకు ఆరోగ్యాకరమైన, నాణ్యమైన, మొక్కలను సరఫరా చేసినట్టు అయితే మంచి దిగుబడులు సాధిస్తారని అన్నారు. మొక్కల పెంపకం లో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, సాంకేతిక ఉద్యాన అధికారి మహేష్, పతంజలి డి జి ఎం బి యాదగిరి, మేనేజర్ జె హరీష్, నర్సరీ అధికారి స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు తేజశ్విని

**....ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**

**...రవాణా ఖర్చుల నిమిత్తం 17వేలు ఆర్థిక సహాయం**

***చింతపల్లి,19నవంబర్,ప్రభాతవార్త:***

మెదక్ జిల్లా చేగుంటలోని మోడల్ స్కూల్లో 16నుండి 18 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో నల్లగొండ జిల్లా జట్టు తరుపున ఆడి మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి వెళ్లే తెలంగాణ జట్టుకు వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని తేజస్విని ఎంపికయ్యారు.డిసెంబర్ 10నుండి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్‌లో తేజస్విని పాల్గొననున్నది. ఆమె ఎంపికపట్ల ఎంఈవో అంజయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు, పిడిలు వేదవతి, రెహానా,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేసి జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.చింతపల్లి మండలం వింజమూరు గ్రామ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆలంపల్లి తేజస్విని తండ్రి ఆలంపల్లి కిషన్. వింజమూరు హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని నేషనల్ వాలీబాల్ టోర్నమెంటుకు అర్హత సాధించడంతో చింతపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మాయిని ఘనంగా సత్కరించి టోర్నీలో పాల్గొనడానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లడానికి రవాణా ఖర్చుల నిమిత్తం 17వేల రూపాయలు సహాయం అందజేశారు.






# బ్రాహ్మణ వెల్లేముల ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి నవంబర్ 19** మంగళవారం నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల వద్ద ఉన్న బ్రాహ్మణ వెల్లేముల ఎత్తిపోతల పథకం సిస్టర్న్, కుడి, ఎడమ డిస్ట్రిబ్యూటరీ కాలువలను పరిశీలించారు.త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ప్రారంభానికి రానున్న దృష్ట్యా ఇంజనీరింగ్, నీటిపారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఆమె ఎత్తిపోతల పథకం పరిసరాలను పరిశీలించారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. దీంతోపాటు పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఎకో టూరిజం ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు మధ్యలో ఉన్న దీవి పై ఏర్పాటు చేయనున్న ధ్యాన కేంద్రానికి రోప్ వే ఏర్పాటు పై చర్చలు జరిపారు. నీటిపారుదల శాఖ ఎస్ ఈ అజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో అశోక్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన

***నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త***



త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పర్యటనను పురస్కరించుకుని హెలిపాడ్ స్థలం మరియు ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు.ఉదయ సముద్రం పైలాన్ ప్రాజెక్టును కూడా ఈ సందర్భంగా ఆమె సందర్శించి పనులపురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట ఇరిగేషన్ సిఈ ఎస్ఈ అజయ్ కుమార్, ఈఈ గంధం శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ అశోక్ రెడ్డి, డిఈ విఠల్,శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు,నాయబ్ తహశిల్దార్ రామకృష్ణ,ఏఈ నవీన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు, ఆర్ఐ తరుణ్ తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ లు ఆర్థికంగా, సామాజికంగా బలపడాలి

*వలిగొండ,నవంబర్ 19 ప్రభాతవార్త:*

ముదిరాజ్ లు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లాలో జరుగుతున్నదని అధ్యక్షులు, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ దొంతరబోయిన కృపా సాగర్ అన్నారు. మంగళవారం మండలంలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బత్తెపు రంగనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ తో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సహజ వనరులైనటువంటి చెరువుల పైన ముదిరాజ్ లు ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. ముదిరాజ్ లు ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకొని అభివృద్ధి చెందాలని



సూచించారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండి రవికుమార్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తెపుపు శేఖర్ నిమ్మల శేఖర్, సూరబోయిన దయాకర్, కలువల లింగస్వామి, బొల్లెబోయిన శేఖర్, చెవ్వ నాగరాజు, ఇట్టబోయిన శంకరయ్య, మారబోయిన పరశురాములు, చెవ్వ పెద్ద వెంకటేశం, చెవ్వ లక్ష్మయ్య, బొల్లె బోయిన బిక్షం, చెవ్వ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల గిరిజన రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి లంబాడి

*భువనగిరి రూరల్ నవంబర్ 19ప్రభాతవార్త:*

కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గిరిజన రైతులు, యువకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి జైలు నుండి విడుదల చేయాలని ,కొడంగల్ ఫార్మా కంపెనీకి భూ సేకరణ వెంటనే నిలిపివేయాలని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధరావత్ రాజు డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,.. ఈ సంఘటనపై ప్రత్యేక కమిటీ వేసి లగచర్ల గ్రామంలో ప్రజల ముందు ప్రజా కోర్టులో విచారణ జరిపి నిజ నిజాలు నిర్ధారణ చేసి, వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనులపై దాడికి పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజాసంఘాలు, అఖిలపక్ష సంఘాలు,వివిధ కుల సంఘాల నాయకుల మద్దతుతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, సామాజిక ఉద్యమ నాయకులు బట్టు రామచందర్ , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సుర్పంగా శివలింగం, శక్తి మిషన్ కర్తల శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు నాయక్, బిజెపి తుర్కపల్లి మండల అధ్యక్షులు శత్రు నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు దారావత్ చంద్రభాన్ నాయక్,జిల్లా కన్వీనర్ రాములు నాయక్ ,జిల్లా ఇన్చార్జ్ భాస్కర్ నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్,బోనగిరి పట్టణ అధ్యక్షులు మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతు కె జెండాగే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

*జిల్లా కలెక్టర్ హనుమంతరావు*




భువనగిరి నవంబరు 19 ప్రభాతవార్త : బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ హనుమంతుకే .జెండగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఎండోమెంట్ కమిషనర్ టూరిజం డైరెక్టర్ గా బదులుపై వెళ్తున్న సందర్భంగా వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరం కాలంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల సమయంలో మంచిగా పని చేసి రాష్ట్రస్థాయిలో జెండాగే గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పనితీరులో సమర్ధుడు ,సామ్యుడు మంచి ప్లాన్ ప్రకారం పని చేసే సమర్థవంతుడిగా హనుమంతు కె. జెండాగే మంచి పేరు తెచ్చుకున్నారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న హనుమంతుకే .జెండగే మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని శాఖలఅధికారులు,ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, వివిధ సంఘము నాయకులు నాకు సహకరించినందున సంతృప్తిగా ఉందని ఎండోమెంట్ కమీషనర్, టూరిజం డైరెక్టర్ హనుమంత్ కే. జండగే అన్నారు.డి సి పి రాజేష్ చంద్ర మాట్లడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఇద్దరం కలసి పనిచేయడం జరిగిందన్నారు. ఉన్నత పదవులకు వెళ్లాలని కోరుకుంటున్నాను. అనంతరం కలెక్టర్ హనుమంత రావు, బదిలీ పై వెళ్లిన హనుమంత్ కే. జండగే ను శాలువా, పూల భోకే తో ఘనంగా సన్మానించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ లు శాలువా,పూలమాలల తో సత్కరించారు..మున్సిపల్ కమిషనర్లు లు,జిల్లా అధికారులు,మండల స్థాయి అధికారులు కూడా జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే,రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్ లను ను శాలువాల తో సన్మానించి, మోమెంట్ లు అందజేశారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, సీఈఒ, శోభా రాణి డి ర్ డి ఓ నాగిరెడ్డి, జేఏసిచైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,రామిరెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం.

*మోత్కూర్ నవంబర్ 19 ప్రభాతవార్త.*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచ్లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సర్పంచ్ల ఫోరం జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య అన్నారు మంగళవారం మోత్కూరులో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్లకు రావలసిన మాజీ పెండింగ్ బిల్లులను ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతిపత్రం ఇవ్వడానికి బయలుదేరిన సర్పంచ్లను అరెస్టు చేయడం హేయమైన చర్యని తీవ్రంగా విమర్శించారు మా పోరాటం ఆగదని ఆయన తెలిపారు

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.

*మోత్కూర్ నవంబర్ 19 ప్రభాతవార్త.*



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఈ కార్యక్రమంలోఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, శితిదిది చైర్మన్ పెలంపూడి వెంకటేశ్వర్లు చౌదరి జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ నర్సింహ,యండి సమీర్, బండారు వెంకట్ రెడ్డి, పట్టూరి అంజయ్య, మెంట నాగేష్, కోమటి జనార్ధన్, అన్నెపు నర్సింహ, కూరెళ్ళ శ్రీరాములు, బందెల రవి,రాంపాక పరశురాములు, ఉప్పులయ్య, తదితరులు పాల్గొన్నారు

## రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టాలి

*అడ్డగూడూరు, నవంబర్ 19 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సందర్శించారు. రైతులు తమ వరి ధాన్యాన్ని తేమ, తాలు లేకుండా ఆరబెట్టాలని సూచించారు.పట్టణ కేంద్రంలోని రైతు వేదికను ఆయన పరిశీలించారు. అనంతరం చౌల్లరామారం, కోటమర్తి గ్రామాలతోపాటు పట్టణ కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రైతులకు ఎమ్మార్పీ రేట్లకే ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలని వారికి సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి పాండురంగ చారి, ఏఈవోలు దయాకర్, నవనీత, అక్షర ఉన్నారు




## గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతిని జయప్రదం చేయాలి

*సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు*

గుండాల ,నవంబర్ 19 ప్రభాతవార్త:మాజీఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతి వేడుకలని విజయ వంత చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు.మంగళవారం గుండాల మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో జరిగిన సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం యాదగిరి రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచారని, నవంబర్ 22న సుద్దాల గ్రామంలో నిర్వహించే వర్ధంతి వేడుకల్లో పార్టీ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనివిజయవంతంచేయాలనిఆయనతెలిపారు.. కే హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల సహాయ కార్యదర్శి సత్యనారాయణ చారి, మండల కార్యవర్గ సభ్యులు యు. కొమురయ్య, జోసఫ్, వెంకన్న, ఆంద్రయ్య, స్వామి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

## అండెం సంజీవరెడ్డి ని పరామర్శించిన జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు

*గుండాల నవంబర్ 19,ప్రభాత వార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకొని జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు అండెం కొండల్ రెడ్డి చిత్రం పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే .హరిచంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ,మండల కార్యవర్గ సభ్యులు కొమురయ్య ,ముఠామేస్త్రి, వెంకన్న, స్వామి ,యాదయ్య మండల సహాయక కార్యదర్శి సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయని కాంగ్రెస్ సంబరాలు ఎందుకు.

*మోత్కూర్ నవంబర్ 19 ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు పరచకుండా విజయోత్సవాలు జరపడం ఎంతవరకు సబబు అని బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజులలో ఇచ్చిన వాగ్దానాలను అన్నిటిని నెరవేరుస్తామని 300 రోజులైనా పూర్తిస్థాయిలో ఏ గ్యారెంటీ పథకాన్ని కూడా నెరవేర్చలేదని అలాగే 420 హామీలు కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కమిషన్ల పథకాల వైపై మోగు చూపుతో మూసి సుందరీ కరణ పేరుతో ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చూస్తుందని ఆరోపించారు మహిళలకు ఇస్తానన్న 2500 తులం బంగారం. ఆడపిల్లలకు స్కూటీ కళ్యాణ లక్ష్మి. తదితర పథకాలు హామీలు అమలు చేసిన తర్వాత మహిళా శక్తి విజయోత్సవ సభ పెట్టుతే గౌరవంగా ఉండేదని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకపోతే జ ఎ బ కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి. గుదే మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# వికలాంగులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: విహెచ్‌పిఎస్

*మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కులపోరాట సమితి (విహెచ్‌పిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్, విహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్‌ఖాన్‌లు అన్నారు. హామీల అమలు కొరకు సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష రెండవ రోజున మంగళవారం వారు మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను రూ. 2016 నుండి రూ. 4,016, వికలాంగుల పెన్షన్ రూ. 40,016 నుండి రూ. 6,016కు పెంచాలని, వికలాంగుల కార్పొరేషన్‌కు స్వయం ప్రతిపాదన కల్పిస్తూ ఇందరమ్మ ఇండ్లలో 5శాతం రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను వెంటనేభర్తీ చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కల్పనతో పాటు, అంత్యోదయ పథకం కింద రేషన్ కార్డులు అందజేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహింళా ఉపాధ్యక్షురాలు ఇందిర, జిల్లా అధ్యక్షురాలు చైతన్యరెడ్డి, సంఘం సీనియర్ నాయకులు వెంకన్న,సురేష్, సోమయ్య, శంకర్, సైదులు, గఫార్, రామేశ్వరి, ఉపేందర్, నరేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు అవగాహన**

**-మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్**

*మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త*

రబీ సీజన్‌లో అధికారులు కల్తీ విత్తనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వీడియో కాన్ఫరేన్స్‌లో పేర్కొనట్లు మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్ అన్నారు. మంత్రి వీడియో కాన్ఫరేన్స్‌లో భాగంగా మంగళవారం రైతువేదికలో పాల్గొని మాట్లాడారు. వరి పంట పొలాలు కోసిన తర్వాత కోయకాలను కాలపెట్టరాదని రైతులకు తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లో అమ్ముకొని మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించినరూ. 500 బోనస్ పొందాలని అన్నారు. కల్తీ విత్తనాలు



అమ్మినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్‌అధ్యక్షుడు, కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, సీనియర్ నాయకులు మహబూబ్‌అలీ, మండల కాంగ్రెస్ నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, కంచుగట్ల లింగయ్యయాదవ్, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్,ఎఇఒలు షఫీ, అఫ్రీన్, రమేష్‌నాయక్, సిబ్బంది శ్రీకాంత్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

# సంఘం బలోపేతానికి కృషి చేస్తా

**-అధికార ప్రతినిధి దైద సురేష్‌మాదిగ**

*మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలో ఎమ్మార్పీఎస్ సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని మండల అధికారప్రతినిధి దైద సురేష్‌మాదిగ అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటిని మచ్చ ఏడుకొండలుమాదిగఅధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంఎస్‌పి జిల్లా కో-అర్డినేటర్‌కందుకూరు సోమన్న అధ్వర్యంలో మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులుగా మహంకాళి సురేష్, మండల అధికారప్రతినిధిగా దైద సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు



శ్రీశైలమాదిగ, ఉపాధ్యక్షులు బోడ సునీల్, ఎంఎస్‌పి నల్లగొండ జిల్లా అధ్యక్షులుశ్రీనివాస్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు దైద రవి, ఎంఎస్‌ఎఫ్ జిల్లా కో-అర్డినేటర్ నూకపంగ మోహన్‌మాదిగ, సీనియర్ నాయకులు దైద రవి, మెరుగు భరత్‌కుమార్‌మాదిగ, నాయకులు మోహన్, నాగరాజు, నాగయ్య, అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు దైద శ్రీనివాస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినుల అక్షరాస్యత, సామర్థ్యాల పెంపు కొరకు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి రమావతు రవి నాయక్ అన్నారు. మండల కేంద్రంలోనిగిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన గురుకుల మినీ బాలికల పాఠశాలలో మంగళవారం విద్యార్థినిలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత దుస్తులు, దుప్పట్లు, ప్లేట్లు, కార్పెట్ తదితర సామాగ్రిని 133 మంది విద్యార్థినిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో3,6,9 తరగతుల్లోని విద్యార్థుల స్థాయి, సామర్థ్యాల గుర్తింపు కొరకు డిసెంబర్ 4న నిర్వహించే



జాతీయ సాధన సర్వే(విఠిళీ) అవసరమైన త ర్ఫీదును విద్యార్థులకు ఉపాధ్యాయులు అందజేయాలన్నారు. విద్యార్థులలో వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ప్రభుత్వమెనూ విధిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయినీలు సక్రీ కమలాదేవి సరోజా తదితరులున్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాద జవాబు దారీతనం సత్వర న్యాయమే లక్ష్యంగా

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.**

*త్రిపురారం. ప్రభాతవార్త:*

శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసులు వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, జవాబు దారితో పనిచేసి సత్వర న్యాయం అందేలా చూడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని త్రిపురారం పోలీస్ స్టేషన్ ను సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలోని పరిసరాల గురించి వాటి స్థితిగతులను ఎస్ ఐ. వై. ప్రసాద్ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాకప్, ఎస్ హెచ్ ఓ గది తదితర ప్రదే శా లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది కి వాళ్ల సూచనలు చేసి విధులను పట్ల ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాల్లో సీసీటీవీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100, వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడంతోపాటు దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ పెంచాలన్నారు నేర పరిశోధనలో అందుబాటులోఉన్న త్యంత ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడంలో ఫలితాలపై ఆరా తీశారు. అంతకుముందు ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, హాలియా సీఐ జనార్ధన్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.






# బిజెపి అధ్వర్యంలో డిఎస్‌పికి వినతి

*మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త*



భారతీయ జనతాపార్టీ అధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాబిజెపి ఓబిసి నాయకులు వనం మదన్‌మోహన్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో బంగ్లాదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, కలకత్తా, వివిధరాష్ట్రాల నుండి రోహింగ్యాంగులు అక్రమంగా నివాసముంటున్నారని, ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారిపై విచారణ చేపట్టాలని కోరారు. అదారాలు, అధార్‌కార్డులు ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేకుండా అక్రమంగా నివాసం ఏర్పర్చుకొని మగ్గం పని పేరుతో మహిళలను, లవ్‌జిహాద్‌పేరుతో హిందూ అమ్మయిలను మోసం చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అరోపించారు. చీరలకు ఎంబ్రాయిడ్ పేరుతో పట్టణ ప్రజలను, మహిళలను, హిందూ విద్యార్థినిలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి సైదులు, పట్టణ అధ్యక్షులు బొట్టు సోములు, జిల్లా ఉపాధ్యక్షులు బంటు యాదగిరి, బిజెపి జిల్లా అదికారప్రతినిధి రాజశేఖర్‌నాయక్, బిజెవైఎం నాయకులు నేరెళ్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ కలశాల ఊరేగింపు.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



ఆంజనేయ స్వామి మాలాధారణ స్వాములు మంగళవారం మండల కేంద్రంలో పవిత్ర కలశాలతో ప్రసన్న ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్షా పరులు, శివ మాల ధారణ, అయ్యప్ప మాలధారణ స్వాములతో కలిసి భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, నగిరి వెంకన్న, జంగిలి శ్రీనివాస్, శరత్ బాబు, అవి రెండ్ల సైదులు, నగిరి శ్రీనివాస్, పిబి శ్రీనివాస్ తదితరులున్నారు

# ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కుమనిషి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధా నమంత్రి హోదాలో దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి



శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీనివాస్ తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరీబి హటావో నినాదంతో పాటు, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయ కరణ, సంస్థానాల విలీనం తదితర సంస్కరణలతో దేశ సమగ్రతకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతరెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, పిబి రవి, నంద్యాల రంగారెడ్డి తదితరులున్నారు.

## చలో నకిరేకల్ కవులు విజయవంతం చేయాలి

*తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త.*

ప్రముఖ ప్రజా కవి గాయకులు వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేండ్ల నా ఊరు గేయకావ్యం ఓయమ్మ నా పల్లెసీమ కోసం గాయనీ గాయకుల ఎంపిక కార్యక్రమం గురువారం రోజున ఉదయం 10గంటలకు మూసీ రోడ్ గీతామందిర్ నకిరేకల్ లో అట్టహాసంగా జరుగుతుంది కావున ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో గాయనీ గాయకులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం అయ్యేలా అందరూ కృషి చేయగలరని సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్. గంట బిక్షపతి. కవి



గాయకులు గడ్డం ఉదయ్. మాగి శంకర్. పాక ఉపేందర్. గజ్జి మంజుల. సిరిపంగి రాధ. కుందమల్ల నాగలక్ష్మ. ఆసక్తిగల కవి గాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# ఇందిరా మహిళా శక్తి సభకు బయలుదేరిన మహిళలు

*తిరుమలగిరి నవంబర్ 19 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాల మహిళలు తిరుమలగిరి మండల కేంద్రానికి చేరుకొని ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన బస్సులలో మండలకేంద్రం నుండి మంగళవారం నాడు హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆర్ట్స్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇందిరా మహిళ శక్తి విజయోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా మండలంలోని మహిళలు సభకు వెళుతున్న తరుణంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బస్సులకు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు అనేక సమస్యలను పరిష్కారం దిశగా ఉంటుందన్నారు ఆరు గ్యారెంటీలు అన్నప్రకారము ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తున్నామని ఆయన తెలిపారు నాడు హనుమకొండలో జరిగే ఈ బహిరంగ సభకు మహిళలను భాగస్వాములుగా



చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరిప్రసాద్ ఏపీఎం మధుసూదన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ కందుకూరు అంబేద్కర్ ఏపీఎం మధుసూదన్ సీసీ ఇద్దయ్య విజయలక్ష్మి కందుకూరు లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ పతేపురం సుధాకర్ కౌన్సిలర్స్ గిలకత్తుల ప్రియులత రామ్ గౌడ్ శ్రీలత కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు

## తక్కువ ఖర్చుతో ఇంటికి హై క్లాస్ లుక్ డీఎస్పీ రవి

*సూర్యాపేట నవంబర్ 19 ప్రభాతవార్త:*

డివైన్ ఇంటిరీయల్ ఎక్స్టీరియర్ సొల్యూషన్స్ ను ప్రారంభించిన డీఎస్పీ రవియువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో రాణించాలనుకోవడం అభినందనీయమని డీఎస్పీ రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ షాపింగ్ కాంప్లెక్స్లో నూతనంగా ఏర్పాటు చేసిన డివైన్ ఇంటిరీయల్ ఎక్స్టీరియర్ సొల్యూషన్స్ను ప్రారంభించి మాట్లాడారు. నమ్మకంతో వ్యాపారం నిర్వహించి నాణ్యమైన పనితో వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నిర్వాహకులు మహ్మద్ ఇమ్రాన్, లక్ష్మికాంత్, తరుణ్ మాట్లాడుతూ నూతన ఇండ్లకు కలర్తో పని లేకుండా తక్కువ ఖర్చుతో మా



ఇంటీరియర్స్ ద్వారా హై క్లాస్ లుక్ ఇస్తామన్నారు. సీలింగ్, టివి యూనిట్ను ఏర్పాటు చేస్తామన్నారు. తుప్పు పట్టకుండా తక్కువ ధరలో వచ్చే డివైన ఇంటీరియర్ ఎక్స్టీరియర్ సోల్యూషన్స్ సేవలను పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల్, రాహుల్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు దివ్యాంగులకు మనోధైర్యాన్ని మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి

*సూర్యాపేట నవంబర్ 19 ప్రభాతవార్త:*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు అధ్యక్షతన మంగళవారం నాడు స్థానిక సూర్యాపేట జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు ఆటలు ఆడటం ద్వారా దివ్యాంగులలో మానసిక ఉల్లాసం, మనోధైర్యం కలుగుతుందన్నారు , అనంతరం జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. దివ్యాంగులు క్యారం బోర్డ్, చెస్, పరుగుపందెం,షార్ట్ పుట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 3న జరిగే జిల్లా స్థాయి ప్రోగ్రాం లో బహుమతులు ప్రధానం చేయబడుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సిడీపీవో లు ,కార్యాలయ సిబ్బంది,దివ్యాంగుల సంఘాల అధ్యక్షులు, నాయకులు , అపూర్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హరిత విప్లవం,పేదరిక నిర్మూలన కై కృషి చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ

*నూతనకల్.. నవంబర్ 19 ప్రభాతవార్త..*

హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసిన మహనీయురాలు,భారతదేశ తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ పేదల గుడిసెలను ఇండ్లుగా మార్చిన, పెద్దల బ్యాంకులను పేదలపరం చేసి దేశ ఆర్థిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు.పరిపాలనా విధానంలోనే ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచానికి దిక్సూచిగా మారిన మహిళా శక్తి, భారతరత్న ఇందిరా గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి,కేశవచారి, శ్రీకాంత్,సిద్ధార్థ,రాచకొండ అయోధ్య,సోమయ్య, సామ ఉపేందర్ రెడ్డి,పజివుల్లా,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## దళితులకు సేవలందించిన ఇందిరమ్మ. ఎమ్మెల్యే మందుల సామేలు

*తిరుమలగిరి నవంబర్ 19. ప్రభాతవార్త.*

ఇందిరమ్మ పాలనలో దళితులకు సేవలందించిన గొప్ప నాయకురాలని తుంగతుర్తి ఎం.ఎల్. ఏ మందులు సామేలు అన్నారు.మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలామాలలు వేసి నీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బల హీన వర్గాలకు ఇందిరమ్మ ఇన్డ్లు, భూ పంపిని, బ్యాంకుల జాతీయకరణ న్నవటి అనేక కార్యక్రమాలు చేసి పేద ప్రజలకు అండగనిలిచిందని చెప్పారు. అనంత్నర హనుమకొండలో జరిగే ప్రజా పాలన విజయోత్సవం, మహిళా శక్తి విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి పాల్గొనే సభకు 5బస్సు లల్లో తరలి వెళ్లే మహిళా సంఘాల మహిళ బస్సులకు పచ్చజెండా ఊపి పంపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై. నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ సాగంటి అనసూయ రాములు, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, ప్రియలత రాము గౌడ్, శ్రీలత, తహసిల్దార్ హరి ప్రసాద్, డిపీఎం వెంకటేశ్వర్లు, ఏపి ఎం మధుసూదన్, జుమ్మిలాల్, కందుకూరై లక్ష్మయ్య, కందుకూరు అంబేద్కర్, సుధాకర్, నాయన కృష్ణ,వంశీ, అబ్బాస్, ప్రజలు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీలో కార్యదర్శులు సతమతం

*మోతె. నవంబర్ 19 ,ప్రభాతవార్త .*

.గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం, జీపీలను ఆదర్శంగా, హరితగ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషిచేస్తున్నారు. గ్రామసమస్యలను పరిష్కరిస్తు ముందుకెళ్లుతున్న కార్యదర్శుల బతుకులు మాత్రం భారంగా మారాయి. ప్రధానంగా వారికి ఆర్థికపరమైన అంశాలు అప్పగించడంతో అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, జనవరి 30తో గ్రామాల్లో సర్పంచ్ ల పాలన పూర్తయిన తరువాత స్పెషల్ ఆఫీసర్లకు ఫిబ్రవరి 1 నుంచి పాలన బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కాగా స్పెషల్ ఆఫీసర్లు నామమాత్రంగా విధులు నిర్వర్తించడంతో కార్యదర్శులపైనే పనిభారం పడుతోంది. ఆపై బిల్లులన్నీ పెండింగ్ ఉండడంతో వారికి తలనొప్పిగా మారింది. మోతె మండలంలోని 29 గ్రామపంచాయతీలు ఉన్నాయి.కాగా స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్ఎఫ్సీ), 15వ ఆర్థిక సంఘం నిధులపైనే ఆధారపడి గ్రామ పంచాయతీ పాలన కొనసాగుతుంది. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాకపోవడంతో ఆర్థిక భారం పడి అప్పుల పాలవుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు మంచినీటి సదుపాయం, ట్రాక్టర్ నిర్వహణ ఖర్చులు ,శానిటేషన్ పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నివారణకు పాగింగ్ చేయించడం, వాటర్ లీకేజీల మరమ్మత్తులు, విద్యుత్ దీపాల నిర్వహణ తదితర అనేక సమస్యలతో తమ పై ఆర్థిక భారం వీటికి తోడు సర్వేలు ,ఇతర శాఖలకు సంబంధించిన పనులు కూడా చేయాల్సి వస్తుందని కార్యదర్శులు వాపోతున్నారు.

## ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ లక్ష్యం

*మద్దిరాల/నవంబర్19:ప్రభాతవార్త :*

ఇందిరమ్మ రాజ్య స్థాపన కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మండల అధ్యక్షులు ముక్కల అయిలమల్లు మండల సేవాలాల్ అధ్యక్షులు వల్లపు రమేష్ అన్నారు. భారతరత్న భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరమ్మ జయంతి పురస్కరించుకొని మంగళవారం నాడు మద్దిరాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు చేసి దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేద గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మ నిలిచిపోయిందని కొనియాడారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించి భూమిలేని నిరుపేదలకు భూములు ఇప్పించారు. గరీబ్ హఠావు అనే నినాదంతో పేదలకు సంక్షేమ ఫలాలు అందించారు. ప్రధానమంత్రి ఉక్కు మహిళగా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొబ్బిలి వెంకన్న, మల్లయ్య,కిషన్ రావు , గణేష్,మండల యూత్ నాయకులు పూజ ఎల్లేష్, మాల్యాల భరత్, భూతం లింగయ్య, ఘనంగా నివాళులు అర్పించారు

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

*తుర్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తొలి భారత మహిళ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఎన్నో భూ సంస్కరణలు తెచ్చి భూములు పంచిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని అన్నారు.అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



దనావత్ శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బో రెడ్డి మహిపాల్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాల రఘు, బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగొని వెంకటేష్, పని గట్ల సుదర్శన్, నాగాయపల్లి శివరాములు, హనుమంతు నాయక్, నరేష్ నాయక్, వల్లెపు రమేష్ ,పసుల సత్యనారాయణ, బీరయ్య ,చంద్రస్, పాముల రాజు, పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

*ఆలేరు నవంబర్ 19 ప్రభాతవార్త*



మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలు పురస్కరించుకొని, మంగళవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఏజాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం ఎస్ విజయ్ కుమార్, నీలం వెంకటస్వామీ, ఎగ్గిడి శ్రీశైలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం, సుక్క రామస్వామి,అంగిడి అంజనేయులు, మన్నే సంతోష్, దూడల రాజశేఖర్, ఆలేటి పాండు, గౌస్, కరుణాకర్ రెడ్డి నరేష్, కుమార్, నిర్మల, మొదలగు తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి 33వ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

*ఆలేరు నవంబర్ 19 ప్రభాతవార్త*

కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి 33వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడి పీడలకు వ్యతిరేకంగా భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి పోరాడాడని అన్నారు ప్రజల కోసమే అనునిత్యం పనిచేశాడని అన్నారు నవంబర్ 21వ తేదీన వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మామిడాల



సోమయ్య గడ్డం నాగరాజు మామిడాల బాల మల్లేష్ నమిలి ఐలయ్య మామిడాల ప్రవీణ్ గంధ మల్ల బలరాం ఎర్రంబెల్లి ఐలయ్య కూల క్రాంతి మామిడాల మహేష్ నమిలి భాస్కర్ మలగసాయి మామిడాల భానుచందర్ ధర్మ నాని తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ పెట్రోల్ బంకులో సౌకర్యాలు కరువు

*ఆలేరు నవంబర్ 19 ప్రభాతవార్త*

ఆలేరు మండలం శారాజిపేట గ్రామ పరిధిలోని ఇండియన్ పెట్రోల్ బంకు (శ్రీ వెంకటేశ్వర ఫీలింగ్ కే ఎస్ కే ) లో సౌకర్యాలు లేకపోవడం తో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. టైర్లలో గాలిని నింపే మిషన్, బాత్ రూము లు, పరిసరాల నిర్వహణ నిబంధనల ప్రకారం లేకుండా పోయాయి. దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతూ వసతులు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ పెట్రోల్ బంక్ యాజమాన్యం స్పందించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత రి ఫీలింగ్ సెంటర్ లో




వసతులు ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు

## భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత ఇందిరా గాంధీ

*రాజాపేట, నవంబర్ 19 ప్రభాతవార్త.*



భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత, పేదల పెన్నిధిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్న భారత మొదటి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదోత్ విఠల్ నాయక్, రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ లు గౌడ్ అన్నారు. మంగళవారం రాజాపేట లో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 105 వ, జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేశారు.పొట్ల బత్తిని వెంకటేష్, గొలనుకొండ బిక్షపతి, రేగు సిద్దులు, అంకతి రమేష్, ఆకిరెడ్డి రమేష్, వైరాగ్యం చంద్రశేఖర్, కాకళ్ళ భరత్, పొట్ట బత్తిని భద్రయ్య, సట్టు సిద్దులు, కొత్త కనకయ్య సోమారం కిష్టయ్య, పుల్లగారి పోచయ్య, గొల్లపల్లి శ్రీను, కొత్త జాల తాజా మాజీ ఉపసర్పంచ్ కోటగిరి పండరి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

*తుర్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంగళవారం ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మెను పరదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని వినతి

*తుర్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

బస్వాపురం రిజర్వాయర్ లో ముంపుకు గురవుతున్న తుర్కపల్లి మండలం రుస్తాపురం రెవెన్యూ పరిధిలో గల చోక్లా తండా, కోక్య తండా, ఫిర్యా తండా గ్రామాల నిర్వాసితులు తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. గిరిజన బిడ్డలం మాకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేవని ,మేము భూమి నమ్ముకొని జీవిస్తున్నామని, మా గిరిజన కుటుంబాల



సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు .ఈ కార్యక్రమంలో మూడు తండాల భూ నిర్వాసితులు పాల్గొన్నారు

## ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

*రాజపేట, నవంబర్ 19 ప్రభాతవార్త*

తాజా మాజీ సర్పంచ్ ల బుకాయి బిల్లులు అధికారంలోకి వచ్చిన నెలలోపే చెల్లిస్తానని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాజా మాజీ సర్పంచులపై ఎమర్జెన్సీ అమలు చేస్తున్నారన్నారు. వరంగల్ పర్యటన సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్టు చేయడం సబబు కాదన్నారు. వెంటనే నిధులు చెల్లించకపోతే మంత్రులను ముఖ్యమంత్రిని ఎక్కడికక్కడ గేరావ్ చేసి నిరసన వ్యక్తం చేయనున్నట్లు గుంటి మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ ధర్మేందర్ సింగ్, నాగర్తి గోపి, మాదొత్ దేవి రాములు నాయక్, చెరుకు కవితా కనకయ్య తదితరులున్నారు.



## పత్తి పంటలను సందర్శించిన డీఏవో

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఆత్మకూర్ (ఎం) మండలం లోని సర్వేపల్లి గ్రామం లో వరి పత్తి పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వరి కోతల అనంతరం అవశేషాలు కాల్చకుండా ఎస్ఎస్పి 50 కేజీల బ్యాగ్/ ఏసీ కి వేసుకొని కలియదున్నడం మంచిదని వివరించడం అన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీకు ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య ఘననివాళి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. మంగళవారంయాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘననిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదగిరిగుట్ట మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

చింతలపాలెం (ప్రభాత వార్త) నవంబర్ : 19,

మండలంలోని కిష్టపురం గ్రామాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ రామాలయం, హనుమాన్ ఆలయ పనులను పరిశీలించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరిగి రహదారులు, డ్రైనేజీలు, పారిశుధ్య నిర్వహణ తీరును తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో ముందుండాలని, అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దలు, నాయకులు ఆలయానికి సంబంధించిన బిల్లులను త్వరగా విడుదల చేయాలని కోరారు..గ్రామస్తులు కోరిన విషయానికి జిల్లా అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి బిల్లులు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం



చేస్తామని తెలిపారు..ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు, పంచాయితీ కార్యదర్శి, గ్రామ నాయకులు, సత్యం, దాడాబుదే , తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయస్వామికి ఘనంగా ఆకుపూజ

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్19, ప్రభాతవార్త:

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో స్వయంవెలిసిన శ్రీ శాల్మలీ కంద గోదా సమేత ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్ర పాలకుడైన ఆంజనేయస్వామి ని ఆరాధిస్తూ మంగళవారం ఆకుపూజ నిర్వహించారు . ఆలయం ఎదుట ఉన్న హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. 108 తమలపాకులతో ఆకుపూజ ను అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. వేకువజామున సుప్రభాత సేవ తో ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకము, గంధసిందూరం, ఆంజనేయస్వామివారికి ఇష్టమైన పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల ప్రసాదాలు నివేదించారు.



అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు . పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు,భక్తులు జనిగల శ్రీనివాస్ గౌడ్, చెవుగాని రాములు, వేదుల రమేష్, దుల్లూరు భాస్కరరావు , రోహిన్ శర్మ ఆలయ ఈవో ఎం. పీ లక్ష్మణ రావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్19, ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29 న జరగనున్న సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభ ,30 డిసెంబర్1న జరిగే ప్రతినిధుల మహాసభల లో పాల్గొనాలని సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ కోరారు . మంగళవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ప్రజల తో మమేకమై ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. . సీతారాంపురం గ్రామంలో ఎనిమిదేళ్ళ క్రితం పనులు ప్రారంభించి వదిలేసిన డబుల్ బెడ్రూం పనులు పూర్తి చేసి అర్హులైన వారికి పంపిణీ చేయాలని కోరారు . మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యత , సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతిలో వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ



చేస్తూ నిరుద్యోగ సమస్యని పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ,వెల్లం శెట్టి వీరస్వామి , లక్ష్మమ్మ. ఎంకమ్మ .సైదమ్మ .లక్ష్మమ్మ ప్రవీణ్ .ఎలక రాజు .కొండలు . రమేష్. కనకయ్య .చంద్రయ్య. మట్టయ్య. వెంకటయ్య. నాగయ్య. గోపి .మోహన్. గురవయ్య .రామకృష్ణ పాల్గొన్నారు.

# అభివృద్ధికి జువారి పరిశ్రమ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది

.చింతలపాలెం ( ప్రభాత వార్త) నవంబర్ 19,

గ్రామ అభివృద్ధికి జువారి పరిశ్రమ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందనీ జువారి ప్లాంట్ హెడ్ జి ఎన్ బి రావు అన్నారు..మంగళవారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో పరిశ్రమ సి ఎస్ ఆర్ నిధులతో 2024 25 కు సంబంధించి 16 లక్షల రూపాయల వ్యయంతో 400 మీటర్ల సిమెంట్ రోడ్డును, అదే విధంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి ఆర్ అండ్ బి రోడ్డును కలిపే విధంగా 100 మీటర్ల సిమెంట్ రోడ్డును ప్రారంభించారు..అదే విధంగా దాదాపు 4.5 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలోని ఎస్సి కాలనీలో ఏర్పాటు చేసిన తాగునీటి ఆర్ ఓ



ప్లాంట్ ను ప్రారంభించారు..ఇట్టి ప్లాంట్ ను స్వయం నిర్వహణ పద్ధతిలో సామాజిక కమిటీకి ప్లాంట్ ను అప్పగించారు..కార్యక్రమంలో హెచ్ ఆర్ హెడ్ పద్మా సింగ్ పాటిల్, పవర్ ప్లాంట్ హెడ్ పాపారావు, సీ ఎస్ ఆర్ మేనేజర్ కరణం లుగేంద్ర పిళ్లై, గ్రామ పెద్దలు కొండారెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్19, ప్రభాతవార్త:

ఇందిరాగాంధీ ప్రపంచంలోనే శక్తివంతమైన ఉక్కు మహిళగా, అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకురాలిగా పనిచేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, మాజీ ఎంపీపీ గుడెపు శ్రీనివాస్ లు అన్నారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం గ్రామంలో ని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి సుస్థిరత పాలన, బడుగు బలహీన వర్గాల వారికి ఆదర్శవంతమైన పరిపాలన అందించిన మహా నాయకురాలు అని కొనియాడారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యరగాని బిక్షం గౌడ్, గడ్డం నాగయ్య యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య , యరగాని నరసింహారావు,యరగాని సైదులు,యరగాని వెంకటేశ్వర్లు, గోపి సోమగాని మట్టపల్లి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

నేరేడుచర్లనవంబర్19(ప్రభాతవార్త).

దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీజయంతినినేరేడుచర్లలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఇంది రాగాంధీ చిత్రపటానికి పూల మాలు వేసి ఘనంగా నివాళ సలర్పించారు మాజీ సర్పంచ్ లు ఆకారపు వెంకటేశ్వర్లు జంగిలి వెంకటేశ్వర్లు మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ మాజీ ఎంపీటీసీ అమరారపు శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల కోటేశ్వరరావు కుంకు శ్రీనివాస్ గంట సైదులు రూపవతు మంగ్యానాయక్ కొణతం రామ్ రెడ్డి కొనతం ఆదిరెడ్డి గోపగాని మారయ్య గౌడ్ కలీం లక్ష్మారెడ్డి మా లోతు గోవింద నాయక్ కూతాటి అంజయ్య ఆవుల సతీష్ సిద్ధపంగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

పాలకీడునవంబర్13(ప్రభాతవార్త)

దివంగత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి ని మంగళవారం పాలకవీడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండవిజయలక్ష్మినరసింహారావు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ లు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ పాలన దేశ చరిత్రలోనే స్వర్ణయుగమన్నారు. ఇందరమ్మ చూపిన బాటలో ఆ మహనేత ఆశయాలకు అనుగుణంగా నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి నీమా నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు శేషు, శ్రీకాంత్, కిషన్, శ్రీను, వినోద్, కృష్ణ, నాగయ్య, సుబ్బు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు చింతలపాలెం విద్యార్థి శశి కుమార్ ఎంపిక

చింతలపాలెం, నవంబర్ 19 (ప్రభాత వార్త )

:ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు చింతలపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి శశి కుమార్ ఎంపికయ్యారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ఉస్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన శశి కుమార్ ను మండల విద్యాధికారి శ్రీనివాస్ అభినందించారు. నిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ముగిసిన రాష్ట్రస్థాయి 68 వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 బేస్ బాల్ బాలుర విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తన ఆటతీరుతో శశి కుమార్ జట్టు విజయానికి కృషి చేశాడన్నారు..అదే విధంగా వరంగల్ జిల్లాపై గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను సైతం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు...డిసెంబర్ 2 నుండి 6 వరకు ఢిల్లీలో జరిగే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించబోతున్నట్లు తెలిపారు. అదే విధంగా నిర్మల్ లో క్రీడా పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించిన షేక్ నాగుల్ షరీఫ్, సిహెచ్ శశి కుమార్, డి శ్రావ్య, హెచ్ జ్ఞానశ్రీ లను ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, నవంబర్ 19 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలో డిసెంబర్ 15 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే సిపిఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న బస్వాపురం రిజర్వాయర్, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డిపల్లి, మూసీ కాలువల విస్తరణ, ప్రక్షాళన, పరిశ్రమల కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలే లక్ష్యంగా సిపిఎం నిరంతర ఉద్యమాలను నిర్వహించాలన్నారు. డిసెంబర్ 15,16,17 తేదీల్లో నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండమడుగు నర్సింహా, బూర్గు కృష్ణారెడ్డి,



గంగదేవి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, రాగీరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, సబిత, ఆదిమూలం నందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, బోదాసు వెంకటేశం, శ్రీను, దేవేందర్‌రెడ్డి, నందగిరి వసంత, చెరుకు లక్ష్మయ్య తదితరులున్నారు.

## నల్లగొండలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, నవంబర్ 19 ప్రభాతవార్త**

మాదిగల ఎబిసిడి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 23న నల్లగొండలో మాదిగల ఉప కులాల ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళిత సంఘం రాష్ట్ర నాయకులు నాగారం అంజయ్య పిలుపునిచ్చారు. చౌటుప్పల్‌లోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అధ్యక్షతన జరిగిన మాదిగ, ఉప కులాల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మాల సోదరులు అడ్డు పడుతున్నారని, మాదిగలను కించ పరిచే విధంగా సామాజిక మాధ్యమాల్లో వ్యవహరిస్తున్నారని, తక్షణమే మానుకోవాలన్నారు. మాదిగ ఉప కులాల సన్నాహక సమావేశంకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని, అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో





ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, సీనియర్ నాయకులు బోయ రామచందర్, బోయ దేవేందర్, అల్లాసిపేట కృష్ణయ్య, ఊదరి వెంకటేష్ మహాజన్, ఉబ్బు వెంకటయ్య, బక్క శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య, బక్క శంకర్, బద్రి లింగయ్య, చింతల దేవరాజు, చింతల సాయిలు, మేడి యాదయ్య, బోయ రాము, తూర్పింటి రవి, యాదయ్య, కట్టెల లింగస్వామి, బొడ్డు శ్రావణ్‌కుమార్, ఊదరి శ్యామ్, ఆరుట్ల లింగస్వామి, చంచల శ్రీనివాస్, దొనకొండ కృష్ణ, బొమ్మ మల్లేశం, బొమ్మ మైసయ్య తదితరులున్నారు.

## ఘనంగా ఇందిరా జయంతి వేడుకలు

**చౌటుప్పల్, నవంబర్ 19 ప్రభాతవార్త**

స్వర్గీయ భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. భారత దేశానికి తొలి మహిళా ప్రధానిగా సమర్థవంతంగా విధులు నిర్వహించి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాటుపడిన ఘనత ఇందిరాకే దక్కిందన్నారు. ఆమె ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కొయ్యడ సైదులుగౌడ్, పోలోజు అనిల్, బొడిగె బాలకృష్ణ, బొంగు జంగయ్యగౌడ్,



బక్క శ్రీనాథ్, కొలను శ్రీనివాస్‌రెడ్డి, గుడ్డేటి యాదయ్య, ఉప్పు భద్రయ్య, అంజయ్య, వెంకటేశం, ఎండి.ఖయ్యూం, నల్ల నర్సింహా, బొబ్బిళ్ళ మురళి, ఎండి.ఖరీం, మొగుదాల రమేష్‌గౌడ్, చింతల సాయిలు, ఊదరి నర్సింహా, శ్రీను, చంద్రకళ, సుధ, శివ, వెంకటేశం, కిషన్, సంతోష్, గోపాల్, శేఖర్, లింగస్వామి, ఆవుల ఏసు, రాజేందర్, యాదయ్య, నర్సింహా, వెంకటేశం, లింగస్వామి, చరణ్ తదితరులున్నారు.

## ఘనంగా స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 19 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, మెఘారెడ్డి, ఎండి.నయీం షరీఫ్, జక్కిడి చంద్రారెడ్డి, రత్తుపల్లి యాదయ్య, రాచకొండ లింగస్వామి, సరిపల్లి సత్యనారాయణ, మహేశ్వరం విఘ్నేశ్వర్, రేవనపల్లి గోపాల్, ఎండి.యూసుఫ్ ఖాన్,



పాలకూర స్వామి, కొర్ర దేవానాయక్, అంతటి ఇస్తారి, గుండమల్ల మల్లేశం, మందుగుల దానయ్య, రేవనపల్లి భిక్షపతి, రాసమల్ల వీరస్వామి, ఏపూరి గోపాల్, శెట్టి శంకరప్ప, గార్లపాటి వెంకటేశంగుప్తా, చింతకింది రాములు, చిలువేరు నర్సింహా, ఎర్రోళ్ల ముత్యాలు, కట్ట రాములు, పెద్దగోని గిరి, గునిగంటి రాజుగౌడ్ తదితరులున్నారు.

## పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి -ధర్మ సమాజ్ పార్టీ

**మాడుగులపల్లి, నవంబర్ 19 ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ,ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, వైద్యం, ఉపాధి, భూమి,ఇల్లు సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షులు జిల్లా నగేష్ కోరారు. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని,అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ ఐదు పథకాలకు పూలే,అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షిరాం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ మట్టయ్య, క్రాంతి, మండల నాయకులు బాలరాజు, శివకృష్ణ, ఆదర్శ్,శివన్‌తదితరులు పాల్గొన్నారు.







## మహిళా శక్తికి వందనం మహిళల ప్రగతికి అభివందనం

**మాడుగులపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త :**

భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలలో మహిళా శక్తికి వందనం... మహిళల శక్తికి అభివందనం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ మంగళవారం వరంగల్ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాల సభకు మాడుగులపల్లి మండల కేంద్రం నుండి తరలి వెళ్లిన మండల మహిళా సమాఖ్య సభ్యురాళ్లు, మాడుగులపల్లి మండల ఎంపిడివో, ఏపీఎం చంద్ర శేఖర్,సీసీలు, నాగయ్య, పోలీస్ సిబ్బంది నీలా మొదలగువారున్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని ఫీడర్ -1 విద్యుత్ స్తంభాల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు పట్టణంలోని పలు చోట్ల కరెంటు సరఫరా ఉదయం 8గం. నుంచి 11గం. వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రాంప్రసాద్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీ, బృందావన కా లనీ, సాయిబాబా థియేటర్ వీధుల్లో ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో మెరుగైన విద్యుత్ సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ స్తంభాలకు అడ్డుగా ఉన్న చెట్లను, చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరా ఇబ్బందులను తొలగించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది చేస్తున్న పనులకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు గొప్పవి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త**



భారతదేశ ప్రధానిగా జాతీయ కాంగ్రెస్ నేత దివంగత ఇంది రాగాంధీ చేసిన సేవలు గొప్పవని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావులు అన్నారు. హుజూ ర్‌నగర్ పట్టణంలోని ఇందిరాభవన్‌లో జరిగిన ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, సాముల శివారెడ్డి, దొంగరి వెంకటేశ్వ ర్లు, మన్సూర్ అలీ, అజీజ్ పాషా, జక్కుల మల్లయ్య, ఎస్.కె.సైదా, ముశం సత్యనారాయణ, మజీద్, గల్లా వెంకటేశ్వర్లు, పోతుల జ్ఞానయ్య, జక్కుల వీరయ్య, బె ఓజిమన్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, చప్పిడి సావిత్రి, పాశం రామరాజు, గోవిందరావు, సుబ్బరాజు, బెల్లంకొండ శ్రీనివాస్, గజ్జి శివ, పాశంకోటమ్మ, కోలపూడి యో హాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుకు సన్మానం

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త**



జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా నియమించబడి మొదటిసారిగా హుజూ ర్‌నగర్‌కు వచ్చిన వంగవీటి రామా రావును హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు వురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలు, పూలవ ాలలతో ఘనంగా సత్కరించి ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ హుజూర్‌నగర్ గ్రంధాలయంతోపాటు జిల్లాలో ఉన్న అన్ని గ్ర ంధాలయాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిల సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. మల్లికార్జున్, మన్సూర్ అలీ, వల్లపుదాసు కృష్ణ, అజీజ్‌పాషా, ఎస్.కె.సైదా, కోలపూడి యోహాన్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, మజీద్, గల్లా వెంకటేశ్వర్లు, సమ్మెట సుబ్బరాజు, బెల్లంకొండ శ్రీనివాస్, కోల మట్టయ్య, బొడ్డు గోవిందరావు, గంజి శివ, పాశం రామరాజు, కోటమ్మ, జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రిన్స్‌పాల్ రాహత్‌ఖాన్



**రామన్నపేట, నవంబరు19 ప్రభాతవార్త** గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్‌ఖాన్ స్పష్టం చేశారు. మంగళవారం 57వ జాతీయ గ్రంధాలయాల వారోత్స వాలను పురస్కరించుకుని స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనశాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ మాట్లాడారు. గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకున్న ప్రతీ ఒక్క వ్యక్తి గొప్పగా రాణించారని, గ్రంధాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని సూచించారు. అనంతరం కళాశాల గ్రంధాలయల సమాచార సహాయ ఆచార్యులు డాక్టర్ రాచమల్ల శ్రీను మాట్లాడుతూ గ్రంధాలయంలో ఉన్నటువంటి వనరులను ప్రతీ విద్యార్థి ఉపయోగించుకుని విజేతలుగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు, పరిపాలనాధికారి కరుణాకర్, అద్యాపకులు డాక్టర్ లక్ష్మీనీలిమ, డాక్టర్ రత్నమంజుల, డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, డాక్టర్ సునీత, డాక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, డి.కిషన్, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ యం.రవీందర్, శ్రీదేవి, రాంబాబు, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

*రామన్నపేట, నవంబరు19 ప్రభాతవార్త*



దేశానికి భారత ప్రధానిగా పనిచేసిన ఇందిరాగాంధీ సేవలు ఎప్పటికీ మరువలేనివని పట్టణ కాంగ్రేస్ అద్యక్షులు ఎం.డి జమీరుద్దీన్ తెలిపారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతి వేడుకలను స్థానిక రహదారి బంగ్లాలో కాంగ్రేస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా జమీర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ నడిచిన బాటలో నడవాలని, మళ్లీ రాహూల్‌గాంధీ ఆద్వర్యంలో దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనం చంద్రశేఖర్, మహ్మద్ నాసర్, సాల్వేరు లింగం, రాపోలు రాజశేఖర్, కోట సుధాకర్, గురుకు శివ, మేడి శంకరయ్య, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, బొడ్డు శంకరయ్య, మహ్మద్ జాని, సంగిషెట్టి బాబు, పల్లపు రవి, కేశవదాస్ ఉదయ్, గాదె సురేష్, మహ్మద్ అజార్, మోటె మహేష్, చిత్తరంజన్ దాస్, మున్షి, చింతల కృష్ణ, గాదె నరసింహ పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి నెట్ బాల్ సెలక్షన్స్

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 19*



నల్గొండ జిల్లా విద్యాశాఖా ధికారి ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొం డ జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల నెట్ బాల్ సెలక్షన్స్ నేడు ఉదయం 9 గంటలకు నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని సెయింట్ జోసఫ్ పాఠశాలలో నిర్వహించబడునని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత,నల్గొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పాఠశాల పిఈటి జె కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడలో పాల్గొనే 14 సంవత్సరములోపు బాల బాలికలు జనవరి 1, 2011 తర్వా త జన్మించిన వారై ఉండాలని అదే విధంగా 17 సంవత్సరముల బాల,బాలికలు జనవరి 1, 2008 తరువాత జన్మించిన వారై ఉండాలని ఈ క్రీడలో పాల్గొనాలనుకునే క్రీడాకారులు తప్పనిసరిగా ఒరిజినల్ బోనఫైడ్ తో హాజరు కావలసి ఉంటుందని ఇంటర్మీడియట్ వారైతే 10 వ తరగతి సర్టిఫికెట్ తో తోపాటు ప్రస్తుత సంవత్సర ఒరిజినల్ బోనఫైడ్ తో హాజరు కావలసి ఉంటుందని వివరాల కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9160494743 ను సంప్రదించాలని వారన్నారు

## స్వాములకు అన్న సమారాధన చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 19:** హాలియాలోని అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం, హనుమాన్ శక్తి జాగరణ సమితి తెలంగాణ వారు అన్నసమారాధన (అన్నదానం)కార్యక్రమం రామాలయంలో 41రోజులు ప్రతి సంవత్స రం నిర్వహిస్తారు. దానిలో భాగంగా మంగళవారం నుండి శనివారం వరకు అయ్యప్పస్వాములకు, ఆంజనేయ స్వాములకు మరియు శివయ్య స్వాములకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి భిక్షను ఏర్పాటు చేశారు. మంగళవారం స్వాములకు బుసిరెడ్డి పాండురంగారెడ్డి చేతుల మీదుగా స్వాములకు వడ్డించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా శ్రీ సీతారామచంద్ర స్వామి సహిత భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, కొంపల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి గుడి చైర్మన్ రాజయ్య, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, నితిన్, మహేందర్ రెడ్డి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రం

*హాలియా ప్రభాతవార్త నవంబర్ 19:*



తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం పైన ఉన్న పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈ బి సి ప్రజలు దాదాపుగా ఒక కోటి కుటుంబా లు ఉన్నాయని నేడు వీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు, ఈ సమస్యల పైన అనుముల మండల తహసిల్దార్ కి ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఐదు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మామిడి రవి మాట్లాడుతూ ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడలే ప్రతి గ్రామంలో ఆధునిక సదుపాయాలతో హాస్పిటల్ నిర్మించాలని, ప్రజలందరికీ వారి వారి అర్హతలను బట్టి గౌరవప్రదమైన పనిని కల్పించాలి తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచవచ్చని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లును నిర్మించి ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలను గుర్తించి సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం భూమిని ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంజియు మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

*నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

అలగప్ప విశ్వవిద్యాలయం, తమిళనాడులో నిర్వహించనున్న అంతర విశ్వవిద్యాలయాల మహిళా కబడ్డీ పొటీలకు ఎంజియు మహిళా జట్టుకు క్రీడాకారిణుల ఎంపికలను మంగళవారం నిర్వహించినట్లు ఎంజియు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా॥హరీష్ కుమార్ తెలిపారు.జట్టులో ఆయేషా, సంగీత, సోని, అభినయశ్రీ, శ్రీజ, శిరీష, పూజిత, హన్సిక, మౌనిక, ముత్యాలు, సుజాత, శివానీలు ఎంపికైనట్లు వారు తెలిపారు.ఈ ఎంపికల్లో ఎంజియు పీడీలు డా॥మురళి, డా॥శ్రీనివాస్‌రెడ్డి, స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఇండియా కోచ్ సుధాకర్,శ్రీనివాస్,ఫ్రాన్సిస్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి



**కట్టంగూర్, నవంబర్ 19, ప్రభాతవార్త** కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారేడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మండలం లోని ఇస్మాయిలపల్లి సిపిఎం 8వ మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి కింద ఇస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో ఘోర వైఫల్యం చెందారని విమర్శించారు. అటు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల జరిగి సంవత్సరం కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల పైన ఆర్థిక భారాలు మోపారని వాటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా నేడు పండించిన పంటకు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ప్రపంచ మార్కెట్లో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పడిపోయినా భారత దేశంలో వాటిని తగ్గించకుండా ప్రధానమంత్రి మోడీ నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం అవుతున్నా చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళి, పియన్‌ఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు యన్న నర్సిరెడ్డి , మురారి మోహన్, చిలుముల రామస్వామి, ఉట్కూరు సుజాత, మాద సైదులు, కక్కిరేణి రామస్వామి, ఇటుకుల సురేందర్, జాల రమేష్, కారింగు మల్లేష్, కట్ట బక్కయ్య, పందుల లింగయ్య, కొండూరి సత్తయ్య దండేంపల్లి శ్రీను, గర్ధ సతీష్, గడగొజు రవీంద్ర చారి, గుడుగుంట్ల రామకృష్ణా, శాఖ కార్యదర్శులు పెంజర్ల కృష్ణ, మాజీ ఉపసర్పంచి జాల ఆంజనేయులు, సీనియర్ నాయకులు పున్న ఆగయ్య, గద్దపాటి ఇస్తరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

*కొండమల్లేపల్లి, నవంబరు 19 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాసేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్ధ నిఖార్సైనన నేతల్లో అగ్రగణ్యులని ఇందిరాగాంధీ అని వారు కొనియాడారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఇందిరాగాంధీ చేసిన సేవలకు ప్రభుత్వం ఆమె పేరుతో ఇందిరమ్మ గృహ పథకంతో వేళ ఇల్లు పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సలహాదారులు పసునూరి యుగంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అందుగుల ముత్యాలు, కుంభం శ్రీనివాస్‌గౌడ్, నీలం శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, రమావత్ రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యేకుల సురేష్ మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, మాద్గుల యాదగిరి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మూడావత్ మంగ్యానాయక్, వరికుప్పల శ్రీనివాస్, బొడిగె శంకర్‌గౌడ్, వస్కుల బక్కలయ్య, కోట్ల జగదీష్, రమావత్ కృష్ణ నాయక్, తోటపల్లి వెంకటయ్య, బూడిద మల్లేష్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్, కూర సాలయ్య, శ్రీనివాస్, హరి నాయక్, గోపి, శివ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7 వరకు జిల్లాలో కళా యాత్రలు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి నవంబర్ 19 (ప్రభాతవార్త) :*

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన కళాయాత్ర కొనసాగించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజా పాలన కళాయాత్ర ప్రచార వాహనాన్ని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19నుంచి డిసెంబర్ 7 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ(భరోసా), ఇందిరమ్మ ఇండ్ల , యువతకు



ఉద్యోగ అవకాశాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,స్కిల్ యూనివర్సిటీ , రెసిడెన్షియల్ స్కూల్స్, స్వయం సహాయక సంఘాల పై ప్రచారం చేయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు టీం లుగా ఏర్పడి మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం, గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. అరుంధతి , అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, కార్యాలయం సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పేస్ ఇంజినీరింగ్ పై అవగాహన

*వలిగొండ,నవంబర్ 19 (ప్రభాతవార్త) :*

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి భిన్న అంశాల పైన అవగాహన ఏర్పరచుకోవాలని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ రిటైర్డ్ ఇంజనీర్ టి. రఘువర్మ విద్యార్థులకు సూచించారు. మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పేస్ ఇంజినీరింగ్ ,ఏరోనాటికల్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ,ఈ సందర్భంగా ఆయన ఉపగ్రహాలను నింగిలోకి పంపించే విధానంపై, రాకెట్ లాంచింగ్, ఉపగ్రహాలను కక్షలోకి పంపించే విధానంలో ఉపయోగించిన గణిత ఫార్ములాలను ,అక్షాంశ, రేఖాంశాలను, వినియోగం వంటి అంశాలను స్మార్ట్ బోర్డు ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రాథమిక



పాఠశాల స్థాయి నుండి అందుబాటులో ఉన్న అంశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా రఘు వర్మ ను , పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు , ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ,భాస్కర్ వృత్తి ఉద్యోగులు సత్యలక్ష్మి రెడ్డి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## .రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

*వలిగొండ, నవంబర్ 19 (ప్రభాతవార్త) :*

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని సంగం గ్రామంలో ఐకెపి, పిఎసిఎస్ ఒరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ధాన్యలక్ష్మి పారు బాయిల్డ్ రైస్ మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితిలో కూడా ఏ ఒక్క రైతు కూడా నష్టపోవడానికి వీలులేదని దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్విని చేసుకోవాలని సూచించారు. రైస్ మిల్ లో స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకొని రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు



## సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ నవంబర్ 19 (ప్రభాతవార్త):*

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ హనుమంతరావు మంగళవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరుగుతూ రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణంగా పరిశీలించి వైద్య సదుపాయాల గురించి సిబ్బందిని ప్రశ్నిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు ఎన్ని జరుగుతున్నాయని, ఎంత మంది పేషంట్లు వస్తారని, అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి వైద్య సిబ్బంది ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా సమయ పాలన పాటించని డాక్టర్లు,సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమర్జెన్సీ వార్డును, అక్కడ అందుతున్న వైద్య సేవలు,మందుల కొరత లేకుండా చూడాలని, మందుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని,ఆసుపత్రికి వచ్చిన రోగుల శాంపిల్స్ ను ప్రైవేట్ ల్యాబ్ కు పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులకు బెడ్ షీట్లు, దిండ్లు పరిశుభ్రంగా లేనందున కలెక్టర్ ఆగ్రహం



వ్యక్తం చేశారు. .తీరు మారకపోతే తొలగించడం జరుగుతుందని, పేషంట్లతో పాటు వచ్చే వారికి మౌలిక వసతులు కల్పించాలని, డీసీహెచ్ఎస్ ను ఆదేశించారు. వీల్ చైర్స్ లేక ఇబ్బంది పడుతున్న పేషంట్స్ కు వెంటనే ఎండీ టిజిఎంఐడిసి ( గిబిలీదిది ) కి ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే జిల్లా ఆసుపత్రి కి వీల్ చైర్స్ పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యశాఖ అధికారి మనోహర్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజారామ్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*భువనగిరి (ప్రభాతవార్త):*

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధనలకు విక్రయించి రైతులు అభివృద్ధి చెందాలని,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఐకెపి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు కూడా నష్టపోవడానికి వీలు లేదని, దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు విక్రయించి రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు.. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికపుడు అన్లోడ్ చేసుకోవాలని , ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు దిగుమతులలో జాప్యం లేకుండా చూడాలని రైస్ మిల్లర్లకు ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత తహసిల్దార్లు,అధికారులు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు



## నల్లచెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ పట్టణంలోని గుండ్లపల్లి నల్లచెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట మండలం దాతర్పల్లి వద్ద సొంత నిధులతో డిపిని ఏర్పాటు చేయడం ద్వారా యాదగిరిగుట్ట మండలం నల్లచెరువు,తోపుగాని చెరువు,గండి చెరువులు నిండి అలుగు పారుతుండడంతో నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీంతో పాటు పట్టణంలో పెద్దమోరి పుర్తి స్థాయిలో మురికిగా ఉండటం ఇప్పుడు వచ్చిన ఈ నీటి తో పెద్ద మోరిలో ఉన్న మురికి పూర్తిగా కొట్టుకపోవడం తో పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గాలి దోమలు లేని ప్రదేశంగా మారింది.ఈ మేరకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టణంలోని పలు కాలనీల వద్ద డ్రైనేజీని పరిశీలించి, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పట్టణ అధ్యక్షులు,అధికారులు, యాదగిరిగుట్ట,పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి డిగ్రీ, పి.జి కళాశాలల బంద్

### మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి విన్నవించిన యాజమాన్యాలు.

*భువనగిరి రూరల్ నవంబర్ 19 (ప్రభాతవార్త) :*

ఫీజు రియంబర్స్మెంట్ విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నేటి నుండి ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ చేపడుతున్నట్లు కళాశాలల యాజమాన్య సంఘం తెలియజేశారు. ఈమేరకు మంగళవారం యాజమాన్యాల సంఘం ప్రతినిధులు మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి ప్రైవేట్ డిగ్రీ కళాశాల బంద్ కు సంబంధించిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రయివేటు డిగ్రీ, పి.జి. కళాశాలల అధ్యక్షులు మారం నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడున్నర ఎండ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల కాకపోవడంతో కళాశాలల భవనాల అద్దెలు, కరెంట్ బిల్లులు, వేతనాలు చెల్లించలేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే సెమిస్టర్ పరీక్షలను బహిష్కరించాలని అలాగే ఫీజు రియంబర్స్మెంట్ వచ్చేంత వరకు కళాశాలలు తెరవ కూడదని నిర్ణయించినట్లు మహాత్మా గాంధీ యూనివర్సిటి వి.సి, రిజిస్ట్రార్, ఎగ్జామినేషన్ కంట్రోలర్ కి నిరవధిక బంద్ యొక్క వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్, సెక్రటరీ సైదారావు, శంకరయ్య, సత్యం, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, హనుమంతు, భాస్కర్ రావు, రామ్మోహన్, శ్రీనివాస్ రెడ్డి, జానయ్య తనితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది: బుసిరెడ్డి

*పెద్దవూర, నవంబర్ 19 (ప్రభాతవార్త):*



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి అన్నారు. మంగళవారం పులిచర్ల శ్రీ సీతారామచంద్ర దేవస్థాన కమిటీ వారి ఆహ్వానం మేరకు బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేవస్థాన సంప్రోక్షణ, హోమం, యజ్ఞం జరుపుతున్న సందర్భంగా గ్రామ ప్రజలు బుసిరెడ్డి పాండురంగారెడ్డిని ఆహ్వానించి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి వినయ్ రెడ్డి, ఇంద్రకంటి వెంకట్ రెడ్డి, కూన్‌రెడ్డి ముత్యంరెడ్డి, మాద్గుల శ్రీను, చందూరు రాము, కృష్ణ, లక్ష్మయ్య, మీసేవ అంజి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభకు భారీగా తరలింపు

నూతనకల్. నవంబర్ 19 ప్రభాతవార్త...



ఈరోజు హనుమకొండ లో జరిగే ఇందిరా మహిళా శక్తి విజయోత్స వ సభకు మండల కేంద్రం నుండి మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఏపిఎం రమణాకర్ సీసీలు ముత్తయ్య సరస్వతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కల్లెం కృష్ణారెడ్డి బొడ్డుపల్లి అంజయ్య ప్రసాద్ భాను మహిళా సంఘ నాయకులు మహిళలు తదితరులు వెళ్లారు

## ఎంపీడీవోకు గ్రామ పంచాయతీ సిబ్బంది వినతిపత్రం అందజేత

మోతె..నవంబర్19, ప్రభాతవార్త



..గ్రామ పంచాయతీ సిబ్బంది గత ఆరు నెలల నుండి వేతనాలు అందక , ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కావున ప్రభుత్వం వెంటనే వేతనాలు అందించాలని కోరుతూ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయులు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, మండల గ్రామ పంచాయతీ కార్మికుల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్మికుల ఉపాధ్యక్షులు పొడపంగి లక్ష్మీనారాయణ, పూసపాటి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు

## వార్త కథనానికి స్పందన ప్రజల ఇబ్బందులు తప్పేను

### ..వంతెన పై ఇరువైపులా రెయిలింగ్ జాలి ఏర్పాటు..

..మోతె.. నవంబర్19,ప్రభాతవార్త..



మండలంలోని సిరికొండ నుంచి మేకలపాటితండ మధ్యలో తాళ్లవాగు పై హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తి అయిన వంతెనకు ఇరువైపులా రేయిలింగ్ నిర్మించక ప్రజలు ప్రమాదాల భారిన పడుతున్నారని గత నెల 25న వార్త జాతీయ దిన పత్రికలో ప్రచురితమైన ..వంతెన పై ప్రయాణించాలంటే దడ.. అనే కథనానికి జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందించి వంతెనపై ఇరువైపులా రేయిలింగ్ జాలి కి సంబంధించిన పనులను చేపట్టారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

.నాగారం నవంబర్ 19

మండల పరిధిలోని నాగారం బంగ్లాలో భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం జాజుల వీరయ్య మంగదుడ్ల దశరథ ఈదుల రమేష్ చంద్ర భయ్యం వెంకన్న పాల్వాయి పరశురాములు యాకూబ్ సైదులు చంద్రశేఖర్ ఉపేందర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంమోటకొండూర్

ప్రభాతవార్త నవంబర్ 19



మోటకొండూర్ మండల పరిధిలోని కదిరేనిగూడెం గ్రామంలో ఇటీవల వేముల రమేష్ అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు య్యెల్లల సంజీవరెడ్డి సహకారంతో కదిరేణిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పైళ్ల గణపతి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 5000 రూపాయలు ,ఆర్థిక సహాయం వేముల రమేష్ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, గంధమల్ల జహంగీర్, పైళ్ల మల్లారెడ్డి,పైళ్ల రమేష్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల కృష్ణ కుమార్,రాంపల్లి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## భారీగా తరలినమహిళలు

మద్దిరాల/ నవంబర్ 19 :ప్రభాత వార్త :



హనుమకొండలో జరిగే ఇందిరా మహిళా శక్తి విజయోత్సవంలో భాగంగా మండల కేంద్రం నుండి 5 బస్సులలో మహిళా సంఘం సభ్యులు భారీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అమీన్ సింగ్ ఏపీఎం మైసయ్య సిసిలు నాగార్జున రెడ్డి రమేష్ వివో ఏలు మహిళా సంఘం అధ్యక్షురాలు సభ్యులు తదితరులు ఉన్నారు

## ఐదేళ్ళలో కోటిమందిని కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట నవంబర్ 19 ప్రభాతవార్త:

ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఉండ్రగొండ లక్ష్మి నర్సింహ్మస్వామి దేవస్థాన చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్ అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్నందున వరంగల్లో మంగళవారం నిర్వహించిన ఇందిర మహిళా శక్తి సభకు సూర్యాపేట నుంచి 2000ల మంది కార్యకర్తలు తరలివెళుతున్న సందర్భంగా వాహనాలకు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజునే మహిళలకు ఉచిత బస్సును ఏర్పాటు చేసి 105కోట్ల మంది ఉచిత ప్రయాణం చేయగా 7,290బస్సులు ఏర్పాటు చేశామన్నారు. చరిత్రలో ఎవరూ చేయలేని కుల గణనను తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి చేస్తున్నారని ఇది పూర్తయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, సీనియర్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేషానాయుడు, తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## స్వామి ఆలయంలో క్షేత్ర పాలకునికి ప్రత్యేక పూజలు

రాజపేట, నవంబర్ 19 ప్రభాతవార్త



రాజపేట మండలం రఘునాథపురం తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై ఉన్న యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ స్వామి వారి పాదాల చెంత నుండి అతి చెరువులోనున్న రఘునాథపురం గ్రామం లో వెంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం, కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన, శ్రీదేవి,భూదేవి, సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ క్షేత్ర పాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామి వారికి విశేషమైన రోజు సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో పంచ సూక్తాలు, మన్య సూక్త పఠనాలతో, శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు తిరుమంజన సేవ ఆలయ అర్చకులు శ్రీ సౌమిత్రి రఘునాథ చార్యులు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి నూతన వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించి సింధూరం లేపనం నిర్వహించి తమలపాకులతో నాగవల్లి దళార్చన వివిధ రకాల పుష్పాలతో హనుమాన్ చాలీసా పారాయణం సహస్ర నామా ర్చనలు,అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామివారికి నైవేద్యం నివేదనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఆలయ అర్చకులు రఘునాథచార్యులు సాయంత్రం ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు, తదుపరి కార్తీక పురాణ పఠనం చేసి ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కారణం అవుతున్న ఉపాధ్యాయుల వాహనాలు

రాజాపేట,నవంబర్19ప్రభాతవార్త

హైదరాబాద్ నుండి రాజపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు హాజరయ్యేందుకు వస్తున్న ఉపాధ్యాయుల వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. పాఠశాలలకు ఆలస్యంగా రావడం, ముందుగానే వెళ్లడం వల్ల లక్ష్యాలు నెరవేరకపోగా ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్న విద్యార్థులు నష్టపోతున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ హడావుడి ప్రయాణం రాజపేట మండలంలో బాటసారులకు ప్రమాదకరంగా మారింది. టీచర్లను తీసుకువస్తున్న వాహన డ్రైవర్ల మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ విషయంపై మండలంలోని నాయకులు, ప్రజలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఉపాధ్యాయుల స్థానికంగా ఉండాలనే ఉత్తర్వును అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే విద్యాబోధన సరిగా జరుగుతుందని వారంటున్నారు.

## తహసిల్దార్ ను కలిసిన దృశ్యం తహసిల్దార్ ను కలిసిన దేవాలయ కమిటీ సభ్యులు

తుర్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పలువుల మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్ ను కలిసి పలుగుల మైసమ్మ దేవాలయ నూతన కమిటీ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్, కమిటీ సభ్యులు పలుగుల లింగయ్య, పోగుల ఆంజనేయులు, కనుక నాగరాజు, తోడేటి జహంగీర్, దొమ్మాట బాబు, పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు నవంబర్ 19 ప్రభాతవార్త

ఆలేరు మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కు చెందిన రిక్షా కార్మికుడు మహమ్మద్ జాఫర్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆలేరు పిఏసిఎస్ పై చైర్మన్ చింతకింది చంద్రకళ లయన్స్ డాక్టర్ చింతకింది నరహరి మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం వంటసూనె సరుకులను అందజేశారు

## రంగోత్సవ్‌లో మెరిసిన గురుకుల విద్యార్థులు

**- జాతీయ, అంతర్జాతీయ పోటీకి ఎంపికైన విద్యార్థులు**

**- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు**

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త*



ఆర్ట్ స్కెచింగ్ విభాగంలో హుజూర్‌నగర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో బ్రహ్మాండంగా రాణించి పలు అవార్డులతో పాఠశాల గొప్పతనాన్ని ప్రతిభను చాటారు. సెప్టెంబర్ నెలలో ముంబైకి చెందిన రంగోత్సవ్ సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఏకంగా 36 మెడల్స్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ స్థాయిలో రాణించి అంతర్జాతీయ పోటీకి విద్యార్థులు ఎంపిక కావ

డం సంతోషంగా ఉందన్నారు. కాగా ఈ రంగోత్సవ్ పోటీల్లో భాగంగా పాఠశాలకు నేషనల్ బెస్ట్ ఫ్యూచరిస్టిక్ స్కూల్ అవార్డ్, అలాగే ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు కు రిమార్కబుల్ కాంట్రిబ్యూషన్ ఆర్ట్ ఎడ్యుకేషన్ జాతీయ అవార్డు, అలాగే ఆర్ట్ టీచర్ డాక్టర్ సూరేపల్లి నాగజాన్‌కు నేషనల్ కళా విభూషణ్ అవార్డు, 9వ తరగతి విద్యార్థి వట్టెపు కార్తీక్‌కు ఆర్ట్ స్కెచింగ్ విభాగంలో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి, అంతేగాకుండా కలరింగ్ విభాగంలో 7వ తరగతి విద్యార్థి ఉబ్బపల్లి జశ్వంత్ కుమార్‌కు నేషనల్ మెరిట్ అవార్డ్‌తోపాటు టాటు మేకింగ్, స్కెచ్, గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, కొలాజ్, క్యారికేచర్, మాస్క్ మేకింగ్, కార్టున్ మేకింగ్, కలరింగ్, హ్యాండ్ రైటింగ్ వంటి విభాగాల్లో మొత్తంగా 15 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్, 7 బ్రాంజ్ మెడల్స్, 2 కన్సొలేషన్ బహుమతులు పొందారు. ఈ సందర్భంగా వివిధ అవార్డులు పొందిన విద్యార్థులను, టీచర్లను పాఠశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు దారా నవీన్, స్టాఫ్ సెక్రటరీ ఎన్.నాగేశ్వరరావు, జెవిపి, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాన్ టీచింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపంచముఖ ఆంజనేయస్వామి సన్నిధిన కార్తీక దీపోత్సవములు

*మేళ్లచెరువు నవంబర్ 19 ప్రభాతవార్త*



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కార్తీక దీపోత్సవములు, దీప ప్రార్ధనలు, హనుమా చాలీసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, అన్న ప్రసాద వితరణ, దైవ నామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హనుమా వేషధారణ భక్తులందరికీ ఆకట్టుకుంది. ఈ కార్య క్రమాల్లో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యస్థాపనే కాంగ్రెస్ లక్ష్యం

*మద్దిరాల, నవంబర్ 19 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ రాజ్యస్థాపన కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండలాధ్యక్షులు ముక్కల అయిలమల్లు, మండల సేవాలాల్ అధ్యక్షులు వల్లపు రమేష్ అన్నారు. భారతరత్న మాజీ ప్రధాని ఉక్కు మహిళా ఇందిరమ్మ జయంతి పురస్కరించుకొని మంగళవారం నాడు మద్దిరాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు చేసి దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేద గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మ నిలిచిపోయిందని కొనియాడారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు నిర్మించి భూమి లేని నిరుపేదలకు భూములు ఇప్పించారు. గరీబ్ హటావో నినాదంతో పేదలకు సంక్షేమ ఫలాలు అందించారు. ప్రధానమంత్రి ఉక్కు మహిళగా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేవారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర నాయకుడు బొబ్బిలి వెంకన్న, మల్లయ్య, కిషన్ రావు, గణేష్, మండల యూత్ నాయకులు పూజ ఎల్లేష్, మల్యాల భరత్, భూతం లింగయ్య ఘనంగా నివాళులర్పించారు.

## ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళి

**-నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ**

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి పై ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దిగోజు నర్సింహా చారి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకోల హన్మంతు గౌడ్, మండల మత్స్య శాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు మొలుగు మల్లేశం, పాశం అనంత రెడ్డి, పరకాల అంజయ్య, రంగ స్వామి, దొంతరబోయిన భాస్కర్, నోముల యాదగిరి, తవిటి అచ్చయ్య, వెల్మకన్య స్వామి, ఎలగందుల మహేష్, మల్లం రమేష్, బాసాని శంకర్, బూడిది శేఖర్, ఎలిమినేటి మురళి, కొండపల్లి సాంబ, చిత్తర్ల అనిల్, గడ్డం హరీష్, లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## .ల్యాబ్ టెక్నిషన్ సస్పెండ్

*భువనగిరి నవంబర్ 19,ప్రభాత వార్త:*

జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది యండి. యూనస్ అలీని సస్పెండ్ చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు బ్లడ్ శాంపిల్ టెస్ట్ లు చేయకుండా, ప్రైవేట్ ఆసుపత్రి లో చేయించు కోమని చెప్పడం జరిగిందని, రోగుల పట్ల బాధ్యత వ్యవహరించనందుకు సస్పెండ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు

## ఘనంగా సంకష్ట హర చతుర్థి అర్చనలు

*మేళ్లచెరువు నవంబర్ 19 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి స్వామివారి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీగణపతి స్వామివారి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతిస్వామి దేవాలయంలో మంగళవారం సంకష్ట హర చతుర్థి అర్చనలు, పంచామృత అభిషేకములు, పండ్ల రసాలతో అభిషేకములు, కార్తీక మాసోత్సవములు, దీప ప్రార్ధనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధా కృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, స్వర్ణ యాజి వెంకట నారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యస్థాపనే కాంగ్రెస్ లక్ష్యం

*పెద్దవూర, నవంబర్ 19 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ రాజ్యస్థాపనే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్ అన్నారు. మంగళవారం పబ్బు యాదగిరి గౌడ్, మిట్టపల్లి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు చేసి దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేద గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మ నిలిచిపోయిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, కత్తి ప్రభాకర్‌రెడ్డి, ఊరే వెంకన్న, కర్నాటి మధుసూదన్ రెడ్డి, అంజిరెడ్డి, బొడ్డు వెంకట్, వెంకటయ్య, లక్ష్మయ్య, రవి, శంకర్, కిలారి మురళి, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

*మోతె.. నవంబర్19, ప్రభాతవార్త*

..మోతే మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం రామిరెడ్డి, దోసపాటీ చిరంజీవి, ఫరీద్, బొడ్డు నరసయ్య, బొడ్డు సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలో బోరు వేయించిన దాత.

*నాగారం నవంబర్ 19 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ ప్రసిద్ధ రామాలయంలో దాత ఎర్ర యాదగిరి మంచినీటి సౌకర్యార్థం కోసం 50 వేల రూపాయల వ్యయంతో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు ఉత్సవాల సమయంలో నీటి వసతి లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నీటి సమస్యను తీర్చడానికి ఆ దేవుడు ఆశీస్సులతో ముందుకు వచ్చానని చెప్పారు. ముందుగా దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కురేశం సంతోష్ కుమార్ దేవదాయ శాఖ చైర్మన్ లక్ష్మీకాంత్ ఆలయ ఈవో శ్రీనివాస్ డైరెక్టర్లు సోమయ్య శంకరయ్య మాజీ ఉపసర్పంచ్ ఎర్ర నరేష్ నాయకులు నరసింహారెడ్డి రాంరెడ్డి వేణు వెంకన్న వెంకట్ రెడ్డి బత్తుల కరుణాకర్ రవి నరసింహ చారి రవీందర్ రెడ్డి రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మాలల సింహగర్జన కరపత్రం ఆవిష్కరణ.

*నాగారం నవంబర్ 19 ప్రభాతవార్త*



1న హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహగర్జన సభ కరపత్రాన్ని మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకోబు మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభకు అత్యధికంగా తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్ నాగారం మండల అధ్యక్షులు జాన్ వెస్లీ తిరుమలగిరి మండల అధ్యక్షులు గంట సందీప్ తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్ మాల మహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్ నాగారం మండల ఉపాధ్యక్షులు వంపు అమృతం ఫణిగిరి గ్రామ శాఖ అధ్యక్షులు గోరంట్ల లక్ష్మయ్య నాగారం గ్రామ ప్రధాన కార్యదర్శి ఎలుక కృష్ణ జక్కుల రాజు నాగారం మండలం నాయకులు ఏరు ఏసేపు ముల్క కమలాకర్ బూర్గుల ఎల్లయ్య గొడిశాల అనిల్ మెట్టు వెంకన్న ప్రసాద్ నీరుడు జోసెఫ్ పాల్గొన్నారు

## ఐదు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

*నాగారం నవంబర్ 19 ప్రభాతవార్త*

విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అనే ఐదు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ నాగారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ నాగరాజు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి. విజయరామరాజు మహారాజ్ మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్, కోకన్వీనర్ పేరాల పెద్ద శ్రీనివాస్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు

